17వ వసంతంలోకి
నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
చిత్తూరు | తిరుపతి
గురువారం | 16 మే 2024 | పేజీలు 9

# జర్నలిస్టులకు రక్షణ కల్పించండి

- దాడులపై పోలీసులకు ఫిర్యాదు చేసిన జర్నలిస్టు సంఘాల ప్రతినిధులు



**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్:** ఫోర్త్ ఎస్టేట్‌గా పిలవబడే తాము నేడున్న పరిస్థితుల్లో నిబద్ధతగా జర్నలిస్టు విధులను నిర్వహించలేకపోతున్నామని, కొందరు ప్రజాప్రతినిధులు జర్నలిస్టులను టార్గెట్ చేసుకొని మాట్లాడడం, బెదిరింపులకు దిగడం, మంగళవారం శ్రీపద్మావతి మహిళా యూనివర్సిటీ వద్ద జరిగిన హింసాత్మక ఘటనను చిత్రీకరిస్తున్న జర్నలిస్టులపై పోలీసులు లాఠీచార్జీ చేసి విధులకు అడ్డు తగలడం పట్ల జర్నలిస్టు సంఘాలకు చెందిన నాయకులు పోలీసులకు వినతి ఇచ్చారు. బుధవారం అలిపిరి పోలీస్ స్టేషన్లో ఏఎస్పి కులశేఖర్‌కు వినతి ఇచ్చారు. ప్రజా ప్రతినిధుల

మిగతా 5లో



బైరాగి వేషంలో గంగమ్మను దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్న భక్తులు

# వైభవంగా గంగమ్మ జాతర ప్రారంభం

- బైరాగి వేషంతో హెూరెత్తిన జాతర సందడి
- భక్తులతో హెూరెత్తిన గంగమ్మ ఆలయం

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్ :** భక్తుల కోర్కెలు తీర్చే కొంగుబంగారమై అశేష భక్తుల పూజలందుకుంటున్న శ్రీతాతయ్యగుంట గంగమ్మ జాతర వైభవంగా ప్రారంభమైంది. తొలి రోజు బుధవారం భక్తుల బైరాగి వేషాలతో హెూరెత్తింది. చిన్న పిల్లల నుంచి వృద్ధుల వరకు ఒళ్లంతా విభూది పూజుకొని నల్లటి బొగ్గు బొట్లు పెట్టుకొని మెడ, కాళ్లు చేతులకు రేల కాయల గజ్జలు కట్టుకొని నడుముకు వేపాకు కట్టి చేత వేపాకు పట్టుకొని నగర పురవీధుల్లో కేరింతలు కొడుతూ విహరించారు. ఉదయం నుంచి రాత్రి వరకు భక్తులు బైరాగి వేషాల కోలాహలం సాగింది. నగర పురవీధుల్లో బైరాగి వేష భక్తులు చిందులు వేస్తూ బూతులు తిడుతూ, గంగమ్మ పాటలు పాడుతూ జాతర సందడి చేశారు. అనంతరం 'వేషాలమ్మ, శ్రీతాళ్లపాక పెద్ద గంగమ్మను దర్శించుకొని శ్రీతాతయ్యగుంట గంగమ్మ ఆలయానికి చేరుకున్నారు. ఆలయ ఆవరణలోని అమ్మవారి పాదల వద్ద కేరింతులు కొడుతూ నృత్యాలు చేశారు. తర్వాత ఆలయ ప్రదక్షణ చేసి అమ్మవారికి

మిగతా 5లో




# హాథీరాంజీ మఠం రూపురేఖలు మారేనా..?

- 124 ఏళ్ల ఘన చరిత్ర
- శిథిలావస్థకు చేరుకున్న మఠం భవంతులు... షాపులు... భవనాలు
- నేడో రేపో పడిపోవడానికి సిద్ధంగా ఉన్న మఠం..
- రానున్న వర్షాకాలంలో పొంచి ఉన్న పెను ప్రమాదం!
- ఇప్పటికైనా మఠం అధికారులు, రాష్ట్ర ప్రభుత్వం సంబంధిత అధికారులు స్పందించాల్సిన అవసరం ఎంతైనా ఉంది
- అంతేకాకుండా పాత భవంతుల స్థానాల్లో ఆధునిక భవనాలను నిర్మించి యథా ప్రకారం లీజుకు ఇవ్వాలని ఇంజనీరింగ్ అధికారులకు సూచనలు
- ఇవి ఎంతవరకు సఫలీకృతం అవుతాయో వేచి చూద్దాం...

**తిరుపతి రెవెన్యూ, మేజర్‌న్యూస్:** సాక్షాత్తు తిరుమల శ్రీవేంకటేశ్వర స్వామితో పాచికలాడి స్వామివారి ఆశీస్సులు పొందిన హథి రాంజీ బాబా ఎంతో గొప్పవాడు అని చెప్పవచ్చు. ఆ బాబా వంశం తరతరాలుగా ఉండడమే కాకుండా తనకు పూజ కైంకర్యాలు చేయాలని ఉద్దేశంతో శ్రీ వెంకటేశ్వర స్వామి కొంతమేర బాబాకు ఆస్తి ఇచ్చిన విషయం అందరికీ విధితమే. నాటి నుంచి నేటి వరకు ఆ బాబాకు చెందిన భూములను ఆయన వంశస్థులు కాపాడుకుంటూ తరతరాలుగా వస్తున్నారు. ఆనాడు రూ. లక్షల్లో బాబా ఆస్తులు నేడు రూ. వేలకోట్లలో ఉన్నాయంటే ఎవరు ఆశ్చర్య పడాల్సిన అవసరం లేదు. అయితే ఈ భూములు కాస్త రాను రాను అన్యాక్రాంతం కావడమే కాకుండా చివరికి ఆ భూములు ఎక్కడ ఉన్నాయి కూడా తెలియని పరిస్థితి ఏర్పడింది. ప్రస్తుతం మిగిలి ఉన్న భూములనైన సంరక్షించుకునేందుకు ఆ బాబా వంశస్తుడైన మహంతి అర్జున్ దాస్ తన వంతు కృషి చేస్తూ వచ్చాడు. కానీ కొందరి మాటలు విని ఆ మహంత్ అర్జున్ దాస్ మఠానికి చెందిన భూములను ఆయన కొంత అన్యాక్రాంతం చేయడం. భూ కబ్జాదారులు కొంత మఠంకు సంబంధించిన భూములను యథేచ్ఛగా కబ్జా చేసి రూ. కోట్లు సంపాదించుకుని జేబులు నింపుకుంటూ జల్సాగా లగ్జరీ లైఫ్ను అనుభవిస్తున్నారు. ఈ మధ్యకాలంలో అర్జున్‌దాస్‌పై వచ్చిన ఆరోపణలతో

మిగతా 2లో

# పటిష్ట భద్రత నడుమ బ్యాలట్ బాక్స్‌లు

- 24 గంటలు పాటు పోలీసులు, కేంద్ర బలగాలతో నిఘా
- జిల్లా ఎస్పీ వి.ఎన్. మణికంఠ చందోలు

**చిత్తూరు క్రైమ్, మేజర్‌న్యూస్:** ఈ నెల 13వ తేదీన జిల్లాలో జరిగిన సార్వత్రిక ఎన్నికల పోలింగ్ అనంతరం



ఇవిఎం. బాక్స్‌లను ఏస్ వి సెట్ కాలేజీ కి తరలించగా వాటిని భద్రపరిచిన స్ట్రాంగ్ రూమ్ లను బుదవారం జిల్లా ఎస్పీ వి.ఎన్. మణికంఠ చందోలు, జిల్లా అధికారులతో కలిసి కాలేజీ పరిశరాలు, పార్కింగ్ ప్రదేశాలను క్షుణ్ణంగా పరిశీలించారు. అనంతరం విధులు నిర్వహిస్తున్న అధికారులకు సిబ్బందికి దిశా నిర్దేశం చేస్తూ కౌంటింగ్ ప్రక్రియ పూర్తయ్యేంతవరకు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని ఏ చిన్న అవాంఛనీయ సంఘటనలకు ఆస్కారం లేకుండా పటిష్ట భద్రతను కల్పించాలని, పటిష్టమైన భద్రత నడుమ ఈవీఎంలకు రక్షణ కల్పిస్తున్న నేపథ్యంలో ప్రతి ఒక్క సిబ్బంది అధికారులు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. పోలింగ్ ప్రక్రియ ప్రశాంత వాతావరణంలో జరిగేల తమ వంతు కృషి చేసిన జిల్లా పోలీసులను, ఇతర రాష్ట్ర పోలీసులు కేంద్ర బలగాలను ఎస్పీ అభినందిస్తూ కౌంటింగ్ ప్రక్రియ ముగిసేవరకు ఇదే స్ఫూర్తితో పని చేయాలని కోరారు. బుధవారం నుండి కౌంటింగ్ పూర్తి అయ్యేవరకు 144 సెక్షన్ అమల్లో ఉంటుందన్నారు. జిల్లాలో ఎవరైనా హింసాత్మకమైన ఘటనలకు

మిగతా 5లో

# దేవుడి దయతో బయటపడ్డాను

- చంద్రగిరి టీడీపీ అభ్యర్థి పులివర్తి నాని

4లో



# రేపటి నుంచి తిరుమలలో శ్రీ పద్మావతి పరిణయోత్సవాలు



**తిరుమల మేజర్‌న్యూస్:** శ్రీ పద్మావతి శ్రీనివాసుల పరిణయోత్సవాలు ఈనెల 17 (రేపటి) నుండి 19వ తేదీ వరకు తిరుమలలో ఘనంగా జరుగనున్నాయి. నారాయణ గిరి ఉద్యానవనాల్లోని పరిణయోత్సవ మండపంలో ఈ వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహిస్తారు. మూడు రోజులపాటు జరుగనున్న ఈ వేడుకలో తొలిరోజు శ్రీ మలయప్పస్వామివారు గజవాహనం, రెండవరోజు అశ్వ వాహనం, చివరిరోజు గరుడవాహనంపై వేంచేపు చేస్తారు. మరోపక్క ఉభయనాంచారులు ప్రత్యేక పల్లకీలలో పరిణయోత్సవ మండపానికి వేంచేపు చేస్తారు. ఆ తరువాత కల్యాణమహెూత్సవం కన్నుల

మిగతా 5లో

## ఆరణికి తెలుగు యువత శుభాకాంక్షలు

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** ఎన్డీఏ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి ఆరణి శ్రీనివాసులు పుట్టినరోజు సందర్భంగా బుధవారం తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి కంకణాల రజనీకాంత్ నాయుడు ఆధ్వర్యంలో ఆరణి శ్రీనివాసులకు శాలువాతో సత్కరించి టిడిపి నాయకులు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగు యువత నాయకులు గాలి పవన్ చౌదరి, కమల్ నాయుడు, జలపోతు చంద్రశేఖర్ రెడ్డి, ఆనంద్ గౌడ్ శుభాకాంక్షలు తెలిపిన వారిలో ఉన్నారు.



## వైభవంగా ధ్వజస్తంభానికి బంగారు తాపడం



**కార్వేటినగరం, మేజర్ న్యూస్:** మండలంలోని కత్తెరపల్లి గ్రామంలో వెలసిన ద్రౌపతి సమేత ధర్మరాజు ఆలయంలో వద్ద ఉన్న ధ్వజస్తంభానికి నంది బోయిన హనుమంతు యాదవ్, భారతి వారి సభ్యుల ఆధ్వర్యంలో ధ్వజస్తంభానికి బంగారు తాపడాన్ని నిర్వహించి అనంతరం తిరుణాల సందర్భంగా ఆలయంలో ధ్వజారోహణ కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. ఆలయం వద్ద1000 మందికి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఆలయం చుట్టూ విద్యుత్ దీపాలన ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు ముని సుబ్రహ్మణ్యం యాదవ్, ముని లక్ష్మి , జీల్లావారి కండి గ్రామానికి చెందిన హనుమంత్ యాదవ్ దాదాపు రూ.12 లక్షలతో వ్యయంతో ధ్వజస్తంభాన్ని ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో ధర్మకర్త ధనగిరి రెడ్డి, కేశవులు, బాబు రెడ్డి, మాజీ సర్పంచ్ రాజగోపాల్ రెడ్డి, నరహరి రెడ్డి పాల్గొన్నారు.

## నష్టపోయిన రైతులకు పరిహారం అందించండి

**కుప్పం, మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని నిమ్మకంపల్లి గ్రామంలో గత వారంలో భారీ ఈదురుగాలులతో కూడిన వర్షాలకు తీవ్రంగా నష్టపోయామని రైతులు బుధవారం ఆందోళన వ్యక్తం చేశారు. రైతులు అప్పయ్య, సుమిత్ర, శరవణ, హరి లకు చెందిన అరటి తోటలు నేలకొరగడంతో నష్టం వాటిల్లిందనీ..పంట చేతికి వచ్చే సమయంలో నోటికి రాకుండా పోయిందని, ప్రభుత్వం స్పందించి పంట నష్ట పరిహారం అందజేయాలని రైతులు కోరారు.



## 45 కుటుంబాలకు నిత్యావసరాలు పంపిణీ



**వాకాడు, మేజర్‌న్యూస్:** మండలంలోని బాలిరెడ్డిపాళెం గ్రామంలోని శ్రీ పట్టాభిరామాలయం కేంద్రంగా నడపబడుతున్న శ్రీ సీతా రామధార్మిక సేవా సంస్థ ఆధ్వర్యంలో ఆర్థికంగా వెనకబడిన 45 కుటుంబాలకు చిట్టమూరు రుక్మిణమ్మ,రామిరెడ్డి మధు కిరణ్ రెడ్డి దాతృత్వంతో ఒక లక్ష ఎనభై వేల రూపాయల విలువ చేసే నిత్యావసరాలు, కూరగాయలు, నగదు అందజేశారు. కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్య అతిథులు మాట్లాడుతూ విదేశాలలో ఉన్నప్పటికీ స్వదేశంలో ఉన్న వారి కోసంగా ఇంత సేవా కార్యక్రమాలు చేస్తున్న చిట్టమూరు రుక్మిణమ్మ, రామిరెడ్డి మధు కిరణ్ రెడ్డిలను హృదయపూర్వకంగా అభినందిస్తున్నామన్నారు. కార్యక్రమంలో దీవి సీతారామాచార్యులు, దీవి శ్రీనివాసాచార్యులు,దీవి లక్ష్మీనరసింహాచార్యులు, విఖనసాచార్య స్వామి,తమిరిశ అనంతాచార్యులు, డాక్టర్ దీవి శ్రీనివాస్, డాక్టర్ నారాయణం వేణుగోపాల్, మేడూరి శ్రీనివాసమూర్తి, పరాశరం రామగోపాల్, తమిరిశ హరిబాబు, దీవి జీవన్, రత్నాకరం రామ మనోహర్, లావణ్య, పద్మజ, రూప తదితరులు పాల్గొన్నారు.

## పెద్దిరెడ్డిని కలిసిన మండల నాయకులు

**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:** మంత్రి పెద్ది రెడ్డి రామచంద్రారెడ్డి, పార్లమెంట ప్యానల్ స్పీకర్ మిథున్ రెడ్డిని కార్వేటినగరం మండలం చెందిన ఎంపీపీ లతా బాలాజీ, స్థానిక సర్పంచ్ ధనంజయవర్మ మండల నాయకులు రాష్ట్ర మంత్రిని ఘనంగా ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి మురుగయ్య, మండల కోఆప్షన్ సభ్యులు ప్రభాకర్ రెడ్డి, ఎస్సీ సెల్ నాయకుడు గోపి, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.



# హథీరాంజి మఠం రూపురేఖలు మారేనా..?

(మొదటి పేజీ తరువాయి...)

ఆయన తన పదవి నుండి తప్పుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఈ నేపథ్యంలో ఏపీలో సీఎంగా వైఎస్ జగన్మోహన్ రెడ్డి బాధ్యతలు చేపట్టిన తర్వాత హథి రాంజీ మఠానికి చెందిన భూములను సంరక్షించేందుకు ఓ డిప్యూటీ స్థాయి కలెక్టర్ ను నియమించాడు. బాధ్యతలు చేపట్టిన రోజు నుంచి నేటి వరకు డిప్యూటీ కలెక్టర్ రమేష్ నాయుడు హథి రాంజీ మఠానికి సంబంధించిన భూములు ఎక్కడెక్కడ ఉన్నాయి. మరి ఎక్కడ కబ్జాకు గురి అయ్యాయి. అనే సమాచారాన్ని పూర్తి వివరాలతో సేకరిస్తూ వచ్చారు...వస్తున్నారు. అంతేకాకుండా అర్జున్ దాస్ హయాంలో కనీసం మఠం పరిధిలో పనిచేస్తున్న ఉద్యోగస్తులకు అధికారులకు సమయానికి జీతాలు కూడా ఇవ్వలేని పరిస్థితి ఏర్పడింది. అసలు కనీసం మఠానికి సంబంధించి లీజుకు ఇచ్చిన షాపులు భవనాల నిర్వాహకుల నుండి అద్దెను వసూలు చేయడంలో పూర్తిగా విఫలమయ్యారు అని చెప్పవచ్చు. దీంతో ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్న చందాన అర్జున్ దాస్ హయాంలో పాలన కొనసాగింది. అంతేకాకుండా అర్జున్ దాస్ ఇష్టానుసారంగా మఠానికి సంబంధించిన భూములను విక్రయించి అందిన కాడికి దోచుకున్నాడు. దీంతో అర్జున్ దాస్ పై అటు మఠానికి సంబంధించిన స్టాఫ్, ఇటు రాష్ట్ర ప్రభుత్వం ఆయనపై సీరియస్ అయింది. దీంతో అర్జున్ దాసును ఆ పదవి నుండి తొలగించిన విషయం అందరికీ తెలిసిందే. ఈ నేపథ్యంలో 1900 సంవత్సరంలో కట్టిన భవంతులు, షాపులు, భవనాలు నేడో రేపో కూలడానికి సిద్ధంగా ఉన్నాయి. 12 4 ఏళ్ల ఘన చరిత్ర ఉన్న భవనాలు భవంతులు షాపులు రానున్న వర్షాకాలంలో పడిపోయే అవకాశాలు చాలా ఎక్కువగా కనిపిస్తున్నాయి. దీంతో అధిక భాగం ప్రాణ నష్టం జరిగే అవకాశం ఉంది. దీనిపై ఇప్పటికే మఠానికి సంబంధించిన అధికారులు సంబంధిత మున్సిపల్ టిటిడి ప్రభుత్వ ఇంజనీర్ అధికారులకు లేఖల ద్వారా తమ విజ్ఞప్తులను చెప్పుకున్నారు. కానీ ఇంతవరకు ఆయా శాఖల ఇంజనీరింగ్ అధికారుల నుంచి స్పందన రాలేదు. దీంతో ఏ సమయంలో ఏం జరుగుతుందో తెలియని అయోమయ పరిస్థితి ఏర్పడింది. దీనిపై ఇటు మఠం అధికారులు సిబ్బంది అటు మున్సిపల్ టిటిడి ప్రభుత్వ అధికారులు, సంబంధిత ఇంజనీరింగ్ అధికారులు ఏ విధంగా స్పందిస్తారు వేచి చూద్దాం. మఠానికి సంబంధించి శిథిలావస్థకు చేరుకున్న భవంతులు భవనాలు షాపులు స్థానంలో వాటిని పగులగొట్టి టెండర్ పద్ధతిలో కొత్త నిర్మాణాలను చేపడతారా...? లేకుంటే పాత భవనాలు భవంతులు షాపులకు కొత్త రంగులు వేస్తారా...? అనేది కొద్ది రోజుల్లో తేల నుంది. అయితే ఇప్పటికే కొన్ని పాత భవంతులకు భవనాలకు షాపులకు చిన్న పాటీ మరమ్మతులు చేసి చేతులు దులుపుకున్నట్లు విశ్వసనీయ సమాచారం. ఈ సంఘటనలు ఏ సమయంలో ఏం జరుగుతాయో ఎంత ప్రాణ నష్టం జరుగుతుందో తెలియని అయోమయ పరిస్థితి. దీనిపై ఇటు రాష్ట్ర ప్రభుత్వం అటు మఠం కి సంబంధించిన అధికారులు ఏ విధంగా స్పందిస్తారో వేసి చూడాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

# వైకాపా నాయకులపై కఠిన చర్యలు తీసుకోవాలి

## - నానిపై దాడిని ఖండించిన టీడీపీ నేతలు

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** శ్రీపద్మావతి యూనివర్సిటీలోని స్ట్రాంగ్ రూమ్ పరిసరాల్లో మంగళవారం తెలుగుదేశం పార్టీ చంద్రగిరి నియోజకవర్గ అభ్యర్థి నానిపై హత్యాయత్నానికి పాల్పడిన వైసీపీకి చెందిన కార్యకర్తలు, చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, మోహిత్ రెడ్డి ఆదేశాలతోనే దాడులకు తెగబడ్డారని 35వ డివిజన్ కార్పొరేటర్ ఆర్‌సి మునికృష్ణ తిరుపతి తెలుగుదేశం పార్టీ పార్లమెంటరీ అధికార ప్రతినిధి ఊట్ల సురేంద్రనాయుడు తీవ్రంగా ఖండించారు. బుధవారం భవాని నగర్ లోని టిడిపి కార్యాలయంలో చెవిరెడ్డి, తదుల్కు పాల్పడిన వైసీపీ నాయకులపై కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని పోస్టర్లను ఆవిష్కరించారు. వైసిపి ఓటమి భయంతోనే తెలుగుదేశం పార్టీ నాయకులపై రాష్ట్రవ్యాప్తంగా దాడులకు పాల్పడుతున్నారని, దాడులు చేస్తుంటే జిల్లా అధికార యంత్రాంగం, పోలీసులు, ఎన్నికల కమిషన్ చర్యలు తీసుకోకుండా ప్రేక్షక పాత్ర వహించడం దారుణమన్నారు. పులివర్తి నాని పై మారనాయుధాలతో దాడి చేయడం పథకం ప్రకారమే నానిని అడ్డు తొలగించాలని దాడులకు పాల్పడ్డారన్నారు. భాస్కర్ రెడ్డి కుటుంబానికి రాజకీయ భవిష్యత్తు ఉండదనే భయంతో భాస్కర్ రెడ్డి ప్రోత్బలంతోనే దాడి జరిగిందని, దాడిలో పాల్గొన్న దోషులతోపాటు భాస్కర్ రెడ్డి వారి తనయుడు మోహిత్ రెడ్డిని అరెస్టు చేసి విచారిస్తే నిజాలు బయటకు వస్తాయన్నారు. ఎన్ని ప్రయత్నాలు చేసిన తండ్రి కొడుకులకి ఓటమి తప్పదని జోస్యం చెప్పారు. ఈవీఎంలో ఉన్న ప్రాంతంలో మారణాయుధాలతో ప్రవేశించారో ఎవరు అనుమతించారో పోలీసులు విచారణ చేపట్టాలన్నారు. ఈ సంఘటనతో ఈవీఎంలు భద్రత పై అనుమానం కలుగుతుందని విచారం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అధికార యంత్రాంగం, పోలీసులు దోషలను వెంటనే గుర్తించి వారిపై అత్యాయత్నం కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించి, స్ట్రాంగ్ రూములకు మూడు అంచుల భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు ఎస్‌విఎం శ్రీధర్. జగ్గా, ధనంజయ్, పవన్, సాయి, సెల్వం, నాని పాల్గొన్నారు.



చెవిరెడ్డిపై చర్యలు తీసుకోవాలని పోస్టర్లు ఆవిష్కరిస్తున్న టీడీపీ నేతలు

# గంగమ్మ జాతరలో అంబలి పంపిణీ

**తిరుపతిఅర్బన్, మేజర్‌న్యూస్:** తిరుపతి గ్రామ దేవతగా, పిలిస్తే పలికే దైవంగా సాక్షాత్తు శ్రీ వెంకటేశ్వర స్వామికి సోదరిగా నిత్యం పూజలందుకుంటున్న శ్రీ తాతయ్యగుంట గంగమ్మ తల్లి జాతరను పురస్కరించుకొని నిమ్మకాయల వీధిలో బుదవారం మునస్వామి ఆధ్వర్యంలో, స్థానిక వ్యాపారస్తుల సహకారంతో బుధవారం భక్తులకు అంబలి పంపిణీ కార్యక్రమం ప్రారంభమైంది. ఈ కార్యక్రమాన్ని నవీన్ కుమార్ రెడ్డి, మాజీ టిసీటీ బ్యాంక్ డైరెక్టర్ భువన్ కుమార్ రెడ్డి, సత్యనారాయణ, చంద్రశేఖర్ రెడ్డి,చిన్నా, షణ్ముగం,మహేష్, రమేష్,నాగార్జున, లలిత, లక్ష్మి స్థానిక వస్త్ర వ్యాపార సంస్థల యాజమాన్యాలు, ఇతర వ్యాపారస్తుల చేతుల మీదుగా భక్తులకు అంబలి పంపిణీ కార్యక్రమం చేశారు. ఈ సందర్భంగా నవీన్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ తిరుపతిలో శ్రీ తాతయ్యగుంట గంగమ్మ జాతర జరిగే 7 రోజులు పాటు ప్రతి వీధిలో ప్రతి ఇంట పండుగ వాతావరణంలో స్నేహితులతో, బంధు మిత్రులతో, సన్నిహితులతో వివిధ రకాల వేషధారణలతో ఆధ్యాత్మిక శోభ నగరంలో ఉట్టిపడేలా అంగరంగ వైభవంగా తరతరాలుగా నిర్వహించడం గంగమ్మ తల్లి కృపకు పాత్రులవడం ఆనవాయితీ వస్తున్న సాంప్రదాయమన్నారు. శ్రీ తాతయ్యగుంట గంగమ్మ తల్లి ఆశీస్సులతో నగరంలో సకాలంలో వర్షాలు పడాలని,ఎటువంటి అంటు వ్యాధులు ప్రబలకుండా ప్రజలంతా సుఖశాంతులతో, ఆయురారోగ్యాలతో ఉండాలని గంగమ్మ తల్లిని నిండు మనస్సుతో పూజిస్తూ అంబలి కార్యక్రమం గత అనేక సంవత్సరాలుగా నిమ్మకాయలవీధిలో అన్ని వర్గాల ప్రజల సహకారంతో విజయవంతంగా నిర్వహిస్తున్నామన్నా రు. జై గంగమ్మ తల్లీ నమో నమః శరణు శరణు తల్లి అంటూ గంగమ్మ తల్లికి హారతులు ఇచ్చి నిమ్మకాయల వీధి ప్రజలంతా భక్తి శ్రద్ధలతో మొక్కులు తీర్చుకున్నారు.




ఆరణి శ్రీనివాసులు గజమాలతో సత్కరిస్తున్న జనసేన నాయకులు

# ఘనంగా ఆరణి పుట్టినరోజు వేడుకలు

**- గజమాలతో సత్కరించిన జనసేన పార్టీ నాయకులు**

తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్: ఎన్డీఏ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి ఆరణి శ్రీనివాసులు పుట్టిన రోజు వేడుకలు బుధవారం ఆరణి నివాసంలో జనసేన పార్టీ నాయకులు, బీసీ నేత నెలవాయి మురళీకృష్ణ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన భారీ కేకును ఆరణి శ్రీనివాసులు కట్ చేసి నాయకులకు పంచిపెట్టారు. అనంతరం నాయకులు గజ మాలతో కిరీటంతో సత్కరించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా నెల వాయి మురళీకృష్ణ మాట్లాడుతూ జూన్ 4న వచ్చే ఫలితాల్లో విజయం సాధించి ఎమ్మెల్యేగా ప్రమాణస్వీకారం చేయడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో భవాని నగర్ చిన్ని, హేమాద్రి, మణి, నరేష్, వినుకొండబాబు, జనసేన నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## వృద్ధాశ్రమంలో అన్నదానం



**కార్వేటి నగరం, మేజర్ న్యూస్:** స్థానిక రాస్ వృద్ధాశ్రమంలో వృద్ధులకు డిఎం పురం పంచాయతీ కరవాటి కండ్రిగ గ్రామం చెందిన మచ్చ నలినీదేవి జ్ఞాపకార్థం ఆమె కుమారులు అనిల్ యాదవ్, సునీల్ యాదవ్, వినోద్ యాదవ్ వారి కుటుంబ సభ్యులు వృద్ధులకు అన్నదానం పండ్లు స్వీట్ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో వారి కుటుంబ సభ్యులు కిషోర్ యాదవ్ దేసయ్య వెంకటముని పాల్గొన్నారు.

## 17న మండల సర్వసభ్య సమావేశం

**కార్వేటి నగరం. మేజర్ న్యూస్:** మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయ ఆవరణలో శుక్రవారం ఉదయం 10:30 గంటలకు మండల సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో లోకనాథ్ నాయుడు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల సర్వసభ్య సమావేశానికి సర్పంచులు ఎంపీటీసీలు మండల స్థాయి అధికారులు తప్పక హాజరు కావాలని ఆయన తెలిపారు.

## విద్వేషాలు అభివృద్ధికి తిలోదకాలు



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎన్నికలు ప్రశాంతంగా ముగిసిందనుకునే తరుణంలో అక్కడక్కడా ప్రత్యర్థులు దాడులు చేసుకుంటున్నారన్న వార్తలు ఆవేదన కలిగిస్తున్నాయని జమాతే ఇస్లామీ హింద్ అధ్యక్షులు షేక్ అమీర్ బాషా అసహనం వ్యక్తం చేశారు. దీనివలన సామాన్య ప్రజలు సైతం భయభ్రాంతులకు గురయ్యే అవకాశం ఉందని అన్నారు. ఇలాంటి దుశ్చర్యలు చేసినవారెవరైనా ప్రభుత్వం కఠినంగా వ్యవహరించాలని కోరారు. అలాగే త్వరితగతిన శాంతిభద్రతలు కాపాడాలని విజ్ఞప్తి చేశారు. ముఖ్యంగా తమ అమూల్యమైన ఓట్లను వినియోగించుకున్న వారందరికీ మా ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు.

# విలువలు లేని విద్య అనర్థాలకు దారితీస్తుంది

**- పి తులసీనాథం నాయుడు**




**పలమనేరు, మేజర్‌న్యూస్:** విలువలు లేని విద్య వలన మంచికంటే చెడు ఎక్కువ జరిగే ప్రమాదం ఉందని తెలుగు సాహిత్య సాంస్కృతిక సమితి అధ్యక్షులు పి.తులసి నాదం నాయుడు అన్నారు. కళామందిరంలో బుధవారం ప్రారంభమైన నైతిక విలువలపై ఉచిత వేసవి తరగతులనుఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పిల్లలకు విలువలు నేర్పడం బాగా తగ్గిపోయిందన్నారు. తల్లిదండ్రులు పిల్లలకు నీతి కథలునీతి పద్యాలు చెప్పాలన్నారు. కథల పుస్తకాలు కొని ఇవ్వాలన్నారు. తమ శిక్షణలో రోజు కథలు చెప్పడం పద్యాలు నేర్పించడం సూక్తులను చెప్పి వివరించడం పిల్లలచే మాట్లాడించడం ఆటలు ఆడించ దం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలోజొన్నవిత్తుల శ్రీరామచంద్రమూర్తి, చంద్రశేఖరయ్య, సంస్థ కార్యదర్శి పుష్ప,విద్యార్థులు పాల్గొన్నారు.

# సంస్కృతం నేర్చుకుని సామాజిక విలువలు పెంపొందించుకోవాలి

**: డా.దోర్బల ప్రభాకర శర్మ**


వేదికపై రామాయణ ఒలింపియాడ్ పోస్టర్‌ను విడుదల చేస్తున్న ముఖ్య అతిథులు

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** ప్రతి ఒక్కరూ కూడా సంస్కృతాన్ని సరళంగా, స్పష్టంగా అధ్యయనం చేసి, సంస్కృతంలో ఉన్న విలువలను తెలుసుకుని తద్వారా సామాజిక, నైతిక విలువలతో ముందుకు వెళ్లాలని పూర్వపు సంస్కృత భారతి ఆంధ్ర ప్రదేశ్ అధ్యక్షులు డా.దోర్బల ప్రభాకర శర్మ వివరించారు. జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయం, సంస్కృత భారతీ ఆంధ్ర ప్రదేశ్ సంయుక్త ఆధ్వర్యంలో బుధవారం ప్రముఖ చెలికాని అన్నారావు భవనంలో చిన్నారులకు, బాలబాలికలకు, పెద్దలకు, సామాజికులకు ఉచిత వేసవి సంస్కృత శిక్షణ శిబిర ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పూర్వపు సంస్కృత భారతి ఆంధ్ర ప్రదేశ్ అధ్యక్షులు డా.దోర్బల ప్రభాకర శర్మ విచ్చేసి, సంస్కృతభాష ఔన్నత్యాన్ని అందరికీ చాటి చెప్పడానికి ప్రత్యేకించి, చిన్నప్పటినుంచే సంస్కృతం బోధించాలనే లక్ష్యంతో ముందు వెళ్తున్నామని తెలిపారు. అందువల్ల అందరూ సంస్కృతాన్ని నేర్చుకుని, సంస్కృత జ్ఞానాన్ని పొందాలని సూచించారు. అనంతరం విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ జివిఎస్ఆర్ కృష్ణమూర్తి మాట్లాడుతూ బాల్య దశ నుంచే సంస్కృత భాష పైన అభిరుచిని కల్పిస్తూ, తద్వారా సంస్కృతంలో చదవడం, రాయడం వంటి విషయాలను ఆట, పాటలతో చక్కగా బాలబాలికులకు, చిన్నారులకు నేర్పడం కొరకు బాలానంద కార్యక్రమన్ని సంస్కృత సంభాషణ శిబిరం ఈ రెండూ వేసవికాలంలో ఉచితంగా విద్యార్థులకు విశ్వవిద్యాలయం తరపున నేర్పించడం జరుగుతుందని వివరించారు. అందరూ సంస్కృతాన్ని బాగా చదువుకుని ముందుకు వెళ్లాలని ఆయన ఆకాంక్షించారు. శ్రీవెంకటేశ్వర ఆయుర్వేద కళాశాల ప్రిన్సిపల్ డా.రేణు దీక్షిత్ మాట్లాడుతూ సంస్కృతం ఎంతో గొప్ప భాషని, అందులో అనేక గొప్ప గొప్ప అంశాలు అధ్యయనం చేయాలని వివరించారు. విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ ప్రొ.ఆర్.జె.రమాశ్రీ సంస్కృత సంభాషణ శిబిరం అవసరాన్ని వివరించారు. అనంతరం వేదిక పైన ఉన్న ముఖ్య అతిథులు రామాయణ ఒలింపియాడ్ పోస్టర్ ను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో సెంటర్ ఫర్ సాంస్క్రిట్ లాంగ్వేజ్ ప్రమోషన్ డైరెక్టర్ డా.ఎస్.ఎల్ సీతారాంశర్మ, సంస్కృత భారతీ ప్రముఖులు డా.ఎం.జి. నందన రావు, డా.కుమార్ బాగేవాడిమఠ్ పాల్గొన్నారు.

# విరివిగా కూలీలకు పనులు కలిపించాలి

**- ప్రాజెక్ట్ డైరెక్టర్ డ్వామా సివి. శ్రీనివాస ప్రసాద్**

**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** శ్రీకాళహస్తి నియోజకవర్గం ఏర్పేడు మండలం రావిల్లా వారి కండ్రిగ, పెన్న గడ్డం పంచాయతిలో జరుగుతున్న పెర్క్యులేషన్ పాండ్, ఫారం పాండ్ పూడిక తీత పనులను ప్రాజెక్ట్ డైరెక్టర్ డ్వామా సివి. శ్రీనివాస ప్రసాద్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన కూలీలతో మాట్లాడుతూ ఈ వేసవిలో ఎండలు తీవ్ర మవుతున్నందు వల్లన ఉదయం 6 గంటలకు పని మొదలు పెట్టి కొలతలు ప్రకారం పని చేసి 10 గంటలు కల్లా పని విడిచి పెట్టాలని, పని వద్ద తాగు నీరు, నీడ, గ్రామం లోని ఏఎన్ యం సహకారంతో ఓఆర్‌స్ ప్యాకెట్‌లు ప్రథమ చికిత్స పెట్టె, వంటివి పని వద్ద ఏర్పాటు చేయాలని సూచించారు. అదేవిధంగా రైతులు బోర్లు, బావులలో నీరు పుష్కలంగా ఉండుటకు రైతుల పొలాల్లో ఫారం ఫాండ్ లూ తవ్వి వర్షపు నీటిని ఒడిసిపట్టి భూగర్భ జలాలను పెంపొందించాలని పిలుపునిచ్చారు. రైతులకు ఇస్తున్న పళ్ళ, పూల తోటల వివరాలు నిమ్మ చెట్లు, జీడి మామిడి, మామిడి, బత్తాయి, నాటు జామ తైవాన్ జామ,సపోటా కొబ్బరి, సీతాఫలం, దానిమ్మ జామున్ నేరేడు, చింత, ఆపిల్ బేర్, డ్రాగన్ ఫ్రూట్, గులాబీ రోజా పూల చెట్లు, మల్లెలు మునగ తోట వంటి పండ్ల, పూల తోటలను ఉపాధి హామీ పథకం ద్వారా రైతులు పెంపకం చేపడితే సస్య రక్షణకు, అంతర పంటల పెంపకం నకు, ఎరువులు ఖర్చు, సాగు ఖర్చు, వాచ్ అండ్ వార్డ్, మెటీరియల్ బిల్లులు కింద మూడు సంవత్సరాలాపాటు ఉపాధి హామీ పథకం ద్వారా రైతులు పెంపకం చేపట్టినందుకు ఆర్థిక ప్రయోజనంలూ కలిపించడం జరుగుతుంది, కావున రైతులు ఈ అవకాశంను సద్వినియోగం చేసుకోవలసినదిగా ప్రాజెక్ట్ డైరెక్టర్ డ్వామా సివి. శ్రీనివాస ప్రసాద్ కోరారు. ఈ కార్యక్రమంలో అధనపు కార్యాక్రమాధికారి అవిలాల దేవరి, సీడీసిఎల్ ఆర్సి చంద్ర శేఖర్ రాజు,జూనియర్ ఇంజనీర్ పాంజాడ బాలాజి రావ్, రావిల్లా వారి కండ్రిగ ఫీల్డ్ అసిస్టెంట్ ఎన్. చంద్రయ్య పెన్నగడ్డం ఫీల్డ్ అసిస్టెంట్ పి. యతి శంకర్ కూలీలు తదితరులు పాల్గొన్నారు.


ఉపాధి హామీ పనులు పరిశీలిస్తున్న పిడి

# పులివర్తి నానిపై హత్యాయత్నం దుర్మార్గం!

**- కారకులను తక్షణం అరెస్టు చేయాలి**
**- సిపిఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ డిమాండ్**

**తిరుపతి అర్బన్, మేజర్ న్యూస్:** చంద్రగిరి టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నానిపై వైసీపీ మూకలు దాడి చేసి ఆయనను అంతం చేయడానికి ప్రయత్నించడం దుర్మార్గం, అప్రజాస్వామ్యమని సిపిఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ జిల్లా కార్యదర్శి రాయపనేని హరికృష్ణ అన్నారు. శ్రీ పద్మావతి మహిళ విశ్వవిద్యాలయం వద్ద ఈవీఎంల భద్రపరిచిన స్ట్రాంగ్ రూమును పరిశీలించడానికి వెళ్లిన పులివర్తి నాని పై వైసీపీ మూకలు అంతం చేయడానికి తీవ్రంగా ప్రయత్నించిన నేపథ్యంలో గాయాలతో స్విమ్స్‌లో చికిత్స పొందుతున్న ఆయనను బుధవారం సిపిఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ జిల్లా కార్యదర్శి రాయపనేని హరికృష్ణ, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రామిశెట్టి వెంకయ్య, జిల్లా కమిటీ సభ్యులు మహేష్ లు పరామర్శించారు. ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం స్విమ్స్ ఆసుపత్రి వెలుపల మీడియాతో మాట్లాడుతూ ప్రశాంతమైన తిరుపతి నగరంలో ఫ్యాక్షనిస్టుల తరహాలో ప్రజలను భయభ్రాంతులకు గురి చేసేలా టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని పై సమ్మెటలు, మద్యం బాటిల్లు, రాడ్లు, కర్రలతో దాడి చేయడం దారుణమని దీనిని తాము తీవ్రంగా ఖండిస్తున్నట్లు చెప్పారు. సంఘటన జరిగిన తీరును పరిశీలిస్తే ముందస్తు ప్రణాళికతోనే ఇదంతా జరిగినట్లు స్పష్టంగా అర్థమవుతుందని ఆరోపించారు ఇందుకు ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డిని ఆయన కుమారుడు మోహిత్ రెడ్డిని పోలీసు తక్షణం అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయని ప్రజలు భావి స్తున్న తరుణంలో ఇలాంటి సంఘటనలు జరగటం సరికాదని హత్య రాజకీయాలకు తెగబడటం మంచి పరిణామం కాదన్నారు. ఇందుకు కారకులైన వారిని తక్షణం 307 కింద కేసులు నమోదు చేసి అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. పులివర్తి నానికి తమ పార్టీ సంపూర్ణ మద్దతు ఇస్తుందని తెలియజేశారు.



# శ్రీవారి ఆశీస్సులతో ఆరణి విజయం తథ్యం

### టీడీపీ నాయకులు మహేష్ యాదవ్

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** శ్రీవారి ఆశీస్సులతో ప్రజల దీవెనలతో ఆరణి శ్రీనివాసులు జరిగిన ఎన్నికలలో విజయం సాధించి తిరుపతి నగర ప్రజలకు ప్రజా సంక్షేమ పాలన అందించాలని తెలుగుదేశం పార్టీ నగర ప్రధాన కార్యదర్శి నైనారు మహేష్ యాదవ్ అన్నారు. ఆరణి శ్రీనివాసులు పుట్టినరోజును పురస్కరించుకుని బుధవారం రుయా ఆస్పత్రి వద్ద మహేష్ యాదవ్ ఆధ్వర్యంలో పేదలకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆరణి శ్రీనివాసులు విచ్చేసి స్వయంగా 1000 మంది రోగుల బంధువులకు, నిరాశ్రయులకు, పేదలకు అన్నదానం చేశారు. ఈ సందర్భంగా నైనారు మహేష్ యాదవ్ మాట్లాడుతూ ఆరణి శ్రీనివాసులు దేవుడు ఆశీస్సులతో ప్రజల దీవెనలతో మరెన్నో పుట్టినరోజులు జరుపుకోవాలని ఆకాంక్షించారు. జరిగిన ఎన్నికల్లో కూటమి విజయం సాధించి ఎమ్మెల్యేగా సేవ చేసేందుకు ప్రజలు మంచికి పట్టం కట్టారని ఆకాంక్షించారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ఆరణి శ్రీనివాసులు పని చేస్తారన్న నమ్మకం ఉందని ఆయన చెప్పారు. ముగిసిన పోలింగ్‌లో ఆరణి శ్రీనివాసులకు ప్రజలు పట్టం కట్టారని ఆనంద్ గౌడ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి, రాష్ట్ర కార్యదర్శి ఆర్పి శ్రీనివాసులు, సుబ్బు యాదవ్, రుద్రకోటి సదాశివం, అక్కినపల్లి లక్ష్మయ్య, లక్ష్మి పాల్గొన్నారు.



## గంగమ్మకు సారె సమర్పణ



**రామచంద్రపురం, మేజర్‌న్యూస్:** తాతయ్య గుంట గంగమ్మ కు ప్రతాప్ స్వామీజీ పట్టు చీర, సారె సమర్పించారు. స్థానిక తాళ్ల పాక పెద్ద గంగమ్మ ఆలయం వద్ద పూజలు నిర్వహించిన అనంతరం భక్తులతో కలసి వూరేగింపుగా బయలుదేరారు. డప్పులు మధ్య, భక్తులువిచిత్ర వేషధారణలతో, లయబద్ద విన్యాసాలతో శోభా యాత్ర గంగమ్మ ఆలయం వైపు సాగింది.శ్రీ తాతయ్య గుంట గంగమ్మకు వూరేగింపుగా గంగమ్మ ఆలయానికి చేరుకుని పట్టు చీర, సారె సమర్పించారు. అమ్మ వారిని దర్శిం చుకుని, మొక్కులు తీర్చుకున్నారు. అమ్మ వారి సేవలో పాల్గొన్న ప్రతాప్ స్వామీజీ వారికి ఆలయ అధికారులు స్వాగతం పలికారు. ఆలయ పాలక మండలి ప్రతినిధులు, అర్చకులు తీర్థప్రసాదాలను అందించారు. భక్తులకు మజ్జిగ వితరణ జరిగింది.

### మాత శిశు మరణాల నివారణపై

# ప్రత్యేక దృష్టి సారించండి

### - జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి డా.ప్రభావతి

**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్:** మాత శిశు మరణాల నివారణ పై ప్రత్యేక దృష్టి సాధించాలని సిబ్బందికి జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి డాక్టర్ ప్రభావతి దేవి సూచించారు. బుధవారం డి యం హెచ్ ఓ డాక్టర్ ప్రభావతి దేవి, నోడల్ అధికారి డాక్టర్ రవి రాజు ఆధ్వర్యంలో జిల్లా టాస్క్ ఫోర్స్ కమిటీ మాత శిశు మరణాలపై ప్రత్యేక సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో డా.ప్రభావతి దేవి మాట్లాడుతూ ఏప్రిల్ నెలలో 13 శిశు మరణాలు 1 మాతృ మరణంపై కేసుల వారిగ వైద్యాధికారి, పర్యవేక్షకులు, ఏఎన్ఎం, ఆశ, అంగన్ వాడి కార్యకర్తలతో ముఖాముఖిగా చర్చించి భవిష్యత్ లో మాతృ మరణాలు జరగకుండా, నివారణ చర్యలు ప్రత్యేక ప్రణాళిక తయారు చేసుకోవాలని ఆదేశించారు. ఈ మధ్యకాలంలో ఎక్కువ కేసులు హార్ట్ ఎటాక్ తో చనిపోతున్నారు. కావున ప్రతి గర్భిణీకి ఈసీజీ పరీక్ష, ఈసీజీలో ఇబ్బందులు ఉంటే ఎకో పరీక్షల ద్వారా ముందుగానే గుర్తించి వారికి తగిన చికిత్స చేయుట, రక్తహీనత రాకుండా ఎప్పటికప్పుడు జాగ్రత్తతో మాతృ మరణాలకు లేకుండా చూడొచ్చునని. ప్రతి గర్భిణీ స్త్రీ కి ఉచిత వైద్యం ప్రభుత్వం నందు, ప్రైవేట్ నందుగానీ ఆరోగ్యశ్రీ ద్వారా జె ఎస్ ఎస్ కె తప్పక ఉపయోగించుకుని అందించాల్సిన అవసరం ఉందని, గ్రామీణ స్థాయిలోని హైరిస్క్ గర్భవతులకు అన్నీ పరీక్షలు నిర్వహించి ప్రణాళిక ద్వారా కాన్పుకు వారం రోజులు ముందుగా ప్రభుత్వ ఆసుపత్రి నందు చేర్పించిన యెడల వారికి ఆర్థిక రవాణా సౌకర్యము కల్పించబడును. మొదటిసారి గర్భం దాల్చిన గర్భవతులపై వైద్యాధికారులు ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. బిడ్డబిడ్డకు కనీసం మూడు సంవత్సరములు కాల వ్యవధి ఉండేలా ఏఎన్ఎంలు గర్భవతులకు వారి కుటుంబ సభ్యులకు అవగాహన కల్పించి ఏదో ఒక కుటుంబ నియంత్రణ తాత్కాలిక పద్ధతులను అవలంబించేటట్లు చేయుట ద్వారా మాతృమరణాలను తగ్గించాలన్నారు. తల్లికి అధిక రక్తపోటు, రక్తహీనత పౌష్టికాహార లోపం వలన కాన్పు సమయంలో జరిగే మాతృ మరణాలను వైద్యాధికారులు ముందస్తు ప్రణాళికల ద్వారా నివారించాలని , సరైన పద్ధతిలో కౌన్సిలింగ్ చేయాలని తెలియజేశారు. కాన్పు అయిన తరువాత వైద్యులు వైద్య సిబ్బంది బాలింతలను సందర్శించి తల్లి మరియు బిడ్డ యొక్క ఆరోగ్య సమస్యలను గుర్తించి తగిన చికిత్సలు అందించి మాతృ, శిశు మరణాలు జరగకుండా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఉషశ్రీ, డాక్టర్ లత, డాక్టర్ మాలతి, డాక్టర్ దీప, డాక్టర్ జానకి రావు, డాక్టర్ శిరీష పాల్గొన్నారు.



# దేవుడి దయతో బయటపడ్డాను : నాని



### ఆసుపత్రి నుంచి పులివర్తి నాని డిశ్చార్జ్

### క్షేమంగా ఉన్నాను.. కంగారు పడకండి.. సంయమనం పాటించండి

### - స్విమ్స్ హాస్పిటల్ నుంచి నేరుగా చంద్రగిరికి నాని

### - గన్‌మెన్ ధరణిని పరామర్శించిన నాని

**చంద్రగిరి, మేజర్‌న్యూస్:** తిరుపతి మహిళా యూనివర్సిటీలో మంగళవారం స్ట్రాంగ్ రూమ్ పరిశీలనకు వెళ్లిన చంద్రగిరి తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నానిపై వైసీపీ మూకలు హత్యాయత్నానికి ప్రయత్నించిన విషయం తెలిసిందే.. వైసిపి గూండాలదాడిలో పులివర్తి నాని, ఆయన గన్‌మెన్ ధరణి, ప్రైవేట్ సిబ్బంది గాయపడ్డారు. వెంటనే పులివర్తి నానిని స్విమ్స్ హాస్పిటల్‌కు తరలించారు. వైద్య పరీక్షలు అనంతరం ఆయనను ప్రత్యేక గదికి తరలించారు. విషయం తెలుసుకున్న మాజీ మంత్రి అమర్నాథ్ రెడ్డి, ఎంపీ అభ్యర్థి దగ్గుమళ్ళ ప్రసాద రావు, పూతలపట్టు ఎంఎల్ఏ అభ్యర్థి మురళి, జిల్లా, రాష్ట్ర నేతలు ఆయనను కలిసి పరామర్శించారు. పులివర్తి నాని ఆరోగ్యం కుదుటపడడంతో హాస్పిటల్ నుంచి చంద్రగిరిలో ఉంటున్న గన్ మెన్ ధరణి ఇంటికి చేరుకున్నారు. ఆయన ఆరోగ్య పరిస్థితి గురించి అడిగి తెలుసుకున్నారు. కుటుంబ సభ్యులకు భరోసా ఇచ్చారు. అక్కడి నుంచి రఘునాథ్ రిసార్ట్స్ లోని ఆయన స్వగృహానికి చేరుకున్నారు. నాయకులు, కార్యకర్తలు పులివర్తి నానిని కలిసేందుకు భారీ స్థాయిలో తరలివచ్చారు. నేను క్షేమంగా ఉన్నాను.. కంగారు పడవద్దని క్యాడర్‌కు సూచించారు. ఓటమి భయంతో చెవిరెడ్డి కుటుంబానికి నిద్రపట్టడం లేదని పేర్కొన్నారు. నన్ను అడ్డు తొలగించి మళ్లీ ఎన్నికలు జరిపించేందుకు పక్కా ప్లాన్ ప్రకారం దాడి చేశారన్నారు. గన్‌మెన్ ధరణి, ప్రైవేట్ సెక్యూరిటీ లేకుంటే ఇవాళ నేను బతికి ఉండే వాడిని కాదన్నారు. ఘటన జరిగిన వెంటనే కార్యకర్తలు చూపిన చొరవ కొండత ధైర్యాన్ని ఇచ్చిందన్నారు. ఇంత మంది ప్రేమాను రాగాలు సంపాదించుకోవడం నా పూర్వజన్మ సుకృతం అన్నారు. తెలుగుదేశం పార్టీకి కార్యకర్తలే బలం అని నిరూపించారని చెప్పారు. ఖచ్చితంగా గెలవబోతున్నామని చంద్రగిరిలో ప్రశాంత వాతావరణం నెలకొల్పుతానని పులివర్తి నాని అన్నారు. అంత వరకు కార్యకర్తలు సంయమనం పాటించాలని కోరారు.



# రామాలయం నిర్మాణ పనులు ప్రారంభం

**శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానం ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు**

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** పట్టణంలో గాండ్ల వీధిలో పురాతనమైన సీతారాముల ఆలయాన్ని పునర్ నిర్మాణ పనులను శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు పరిశీలించినారు. అనంతరం ఆలయం స్లాబ్ నిర్మాణ పనులను కూడా ప్రారంభించారు. దేవస్థానం ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు మాట్లాడుతూ శ్రీకాళహస్తి పట్టణం గాండ్ల వీధిలో పురాతనమైన సీతారాముల వారి ఆలయం శిధిలావస్తా చేరుకున్న తెలిసి గాండ్ల సంఘం నాయకులు. స్థానికులు అంత కలిసి పునర్నిర్మాణం చేస్తున్నారని తెలియజేశారు. వీలైనంత త్వరలో పనులను పూర్తి చేసి మహా కుంభాభిషేకం పనులు కూడా ప్రారంభించాలని కోరుతున్నాం తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గాండ్ల సంఘం ప్రెసిడెంట్ రాజేంద్రప్రసాద్, పాలమంగళం రవి, బి.గణేష్, పుత్తూరు సురేష్,బి.విజయ శేఖర్, చంద్రశేఖర్, మునిలక్ష్మి, లక్ష్మీగీత, బి.దేశమ్మ, గాండ్ల సంఘం సభ్యులు పాల్గొన్నారు.



## ఆరణికి పుట్టినరోజు శుభాకాంక్షలు వెల్లువ

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** ఎన్డీఏ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి ఆరణి శ్రీనివాసులు పుట్టినరోజు సందర్భంగా బుధవారం ఆయన నివాసం వద్ద తెలుగుదేశం బిజెపి నాయకులు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. రాష్ట్ర పంచాయతీరాజ్ ఛాంబర్ అధ్యక్షులు సింగంశెట్టి సుబ్బరామయ్య ఆరణి శ్రీనివాసులును గజమాల, శాలువాతో సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సురేంద్ర రాజు, సింగంశెట్టి మురళి, మునిసుబ్రహ్మణ్యం, ధనశేఖర్, పోకల జనార్ధన్, నైనారు జగదీష్, చంద్రశేఖర్. పాల్గొని శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే బిజెపి జిల్లా అధికార ప్రతినిధి పోనగంట భాస్కర్ ఆరణి శ్రీనివాసులకు పుష్పగుచ్చం అందించి, శాలువుతో సత్కరించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు.



## ఘనంగా ఆరణి శ్రీనివాసులు జన్మదిన వేడుకలు

**పలమనేరు, మేజర్‌న్యూస్:** తిరుపతి గంగమ్మ జాతర సందర్భంగా తిరుపతి జనసేన గ్లాజు గుర్తు ఎమ్మెల్యే అభ్యర్థి ఆరణి శ్రీనివాసులు జన్మదిన వేడుకలను స్థానిక గంగమ్మ గుడి వద్ద రాష్ట్ర కాపు యువత అధ్యక్షుడు పూల చైతన్య మోహన్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. వారు మాట్లాడుతూ జే.ఎం.సి శ్రీనివాసులు జన్మదిన వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో సోమశేఖర్‌నాయుడు, అమ్ములు, మురళికృష్ణ, జగదీష్, సురేష్, భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.



# రేపటి నుంచి తిరుమలలో ప్రద్మావతి పరిణయోత్సవాలు



(మొదటి పేజీ తరువాయి)

పండుగగా నిర్వహిస్తారు.

**ఆర్జిత సేవలు రద్దు :** శ్రీ పద్మావతి పరిణయోత్సవాలు సందర్భంగా మే 17 నుండి 19వ తేదీ వరకు ఆర్జిత బ్రహ్మోత్సవం, సహస్రదీపాలంకార సేవలను టీటీడీ రద్దు చేసింది.

**పౌరాణిక ప్రాశస్త్యం :** పురాణాల ప్రకారం సుమారు ఐదు వేల ఏళ్ల కిందట, అంటే కలియుగం తొలినాళ్లలో సాక్షాత్తు వైకుంఠం నుండి శ్రీమహావిష్ణువు శ్రీ వేంకటేశ్వరునిగా భూలోకానికి తరలివచ్చారు. ఆ సమయంలో నారాయణ వనాన్ని పరిపాలిస్తున్న ఆకాశరాజు తన కుమార్తె అయిన పద్మావతిని శ్రీవేంకటేశ్వరునికిచ్చి వివాహం చేశారు. ఆకాశరాజు వైశాఖశుద్ధ దశమి శుక్ర వారం పూర్వ ఫల్గుణి నక్షత్రంలో నారాయణవనంలో కన్యాదానం చేసినట్లుగా వేంకటాచల మహాత్మ్యం గ్రంథం తెలుపుతోంది. ఆనాటి పద్మావతీ శ్రీనివాసుల కల్యాణోత్సవ ముహూర్తానికి గుర్తుగా ప్రతి వైశాఖ శుద్ధ దశమినాటికి ముందు ఒక రోజు, తరువాత ఒక రోజు కలిపి మొత్తం మూడురోజుల పాటు పద్మావతీ పరిణయోత్సవాన్ని టీటీడీ నిర్వహిస్తోంది. 1992వ సంవత్సరం నుంచి ఈ ఉత్సవం జరుగుతోంది. ఆనాటి నారాయణవనానికి ప్రతీకగా తిరుమల నారాయణగిరి ఉద్యానవనంలో పద్మావతీ పరిణయ వేడుకలు జరగడం విశేషం.



## జర్నలిస్టులకు రక్షణ కల్పించండి

(మొదటి పేజీ తరువాయి)

అక్రమ చుట్టాలను పత్రికల ద్వారా బయటపెట్టినందుకు బహిరంగ బెదిరింపులే కాకుండా ఇళ్ల వద్దకు రెక్కీ పంపిస్తున్నారని ఏఎస్పి ఎదుట వాపోయారు. మంగళవారం సిఆర్పిఎఫ్ బలగాలు అలిపిరి సిఐ రామ చంద్రారెడ్డి సూచనలతోనే మీడియా ప్రతినిధులు, కెమెరామెన్లపై లాఠీల తో కొట్టారని, ఆ గాయాలను ఏఎస్పికి చూపారు. ప్రజాస్వామ్య పరి రక్షణలో భాగంగా విధులు నిర్వహించే జర్నలిస్టులకు భద్రత కల్పించా లని విజ్ఞప్తి చేశారు. జర్నలిస్టు సంఘాల ప్రతినిధులు, జర్నలిస్టులు, ఫోటో జర్నలిస్టులు పాల్గొన్నారు.

## పటిష్ట భద్రత నడుమ బ్యాలట్ బాక్సులు

(మొదటి పేజీ తరువాయి)

పాల్పడిన, విద్వేషాలు రెచ్చగొట్టే విధంగా వ్యవహరించిన, అటు వంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్పీ హెచ్చరించారు. 144 సెక్షన్ అమల్లో ఉన్నందున ఎక్కడ 5గురికి మించి గుంపులు, గుంపులుగా ఉండకూడదని, అనుమతులు లేకుండా ఎక్కడ సభలు, ప్రచారాలు నిర్వహించకూడదన్నారు. ఎవరైనా అతిక్రమించిన చట్టపర మైన చర్యలు తీసుకుంటామన్నారు. విధి నిర్వహణలో ఉన్న ప్రభుత్వ ఉద్యోగులకు, పెళ్లిళ్లు, అంత్యక్రియలకు మినహాయింపు ఇచ్చామన్నారు. తదుపరి ఉత్తర్వులు వెలువడేవరకు 144సెక్షన్ జిల్లాలో అమలవుతుం దన్నారు. జిల్లా ప్రజలు, అన్ని రాజకీయ పార్టీ నాయకులు, దృష్టిలో పెట్టుకోవాలన్నారు. ఎస్పీతో పాటు అడిషనల్ ఎస్పీ అడ్మిన్ ఎస్.ఆరిఫుల్లా, చిత్తూరు సబ్ డివిజన్ డి.ఎస్పీ రాజ గోపాల్ రెడ్డి, ఏ.ఆర్ డి.ఎస్పీ మహబూబ్ బాష, పూతలపట్టు ఇన్స్పెక్టర్ సుదర్శన ప్రసాద్, ఆర్.ఐ. నీలకంటేశ్వర రెడ్డి సిబ్బంది పాల్గొన్నారు.

## వైభవంగా గంగమ్మ జాతర ప్రారంభం

(మొదటి పేజీ తరువాయి)

మొక్కులు తీర్చుకున్నారు. కొందరు భక్తులు తమ కుటుంబ సమేతంగా ఆలయానికి చేరుకొని పొంగళ్లు పెట్టి అమ్మవారికి సమర్పించారు. అమ్మవారిని దర్శించుకొని మొక్కులు తీర్చుకున్నారు. కొందరు వెయ్యి కళ్ల దుత్తలు నెత్తిన పెట్టుకొని ఆలయ ప్రదక్షిణ చేసి మొక్కులు తీర్చుకున్నారు. జాతర సందర్భంగా బుధవారం ఆలయంలో అమ్మవారికి పూజలు నిర్వహించి ప్రత్యేక అలంకరణలో కొలువు తీర్చారు. ఉదయం నుంచి రాత్రి వరకు వేలాది మంది భక్తులు ఆలయానికి విచ్చేసి పూజలు చేసి అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక అలంకరణలో కొలువు తీర్చారం, ఉదయల నుంచి రాత్రి వరకు వేలాది మంది భక్తులు ఆలయానికి విచ్చేసి పూజలు చేసి అమ్మవారిని దర్శించుకొని మొక్కులు తీర్చుకున్నారు.

**నేడు బండవేషం...** తిరుపతి గంగజాతర ఉత్సవాల్లో భాగంగా రెండో రోజు గురువారం భక్తులు బంధవేషంలో అమ్మవారిని దర్శించుకోవడం ఆనవాయితీ. జాతర సాంప్రదాయం ప్రకారం కైకాల వారు బండో చిన్నది (స్త్రీ వేషం), చాకలి వారు బండోడు (పురుషవేషం) వేస్తారు. స్థానికులు పిల్లలు, పెద్దలు బండవేషాలయ వేస్తారు. ఎర్రటి కుంకుమ ఒళ్లంతా పూసుకొని బొట్లు పెట్టుకొని బొరుగుల దండలు, బండపూల దండ మెడకు, చేతికి కట్టుకొని రోకలి, కర్ర చేతపట్టి లయబద్ధంగా శబ్దం చేస్తూ బూతులు తిడుతూ పురవీధుల్లో విహరిస్తారు.











### ఏపీఆర్‌డి సెట్ ప్రవేశ పరీక్షలో

## ఎస్వీ కళాశాల విద్యార్థుల ప్రతిభ

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రెసిడెన్షియల్ డిగ్రీ కళాశాలల్లో ప్రవేశాలకు నిర్వహించిన ప్రవేశపరీక్షలో తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఎస్.వి. జూనియర్ కళాశాల విద్యార్థులు రాష్ట్ర స్థాయిలో ర్యాంకులు సాధించారు. బిఎస్సి(ఎమ్.ఎస్.సి.ఎస్) విభాగంలో రాష్ట్రస్థాయి మొదటి ర్యాంకును బి.రాజ శేఖర్, 2వ ర్యాంకును యు.పవన్ కుమార్, 7వ ర్యాంకును సి.గౌరీ శంకర్, 8వ ర్యాంకును విజయ కుమార్, మిగిలిన వారు 9, 13, 21, 27, 33 ర్యాంకులతో మొత్తం ఎనిమిది మంది విద్యార్థులు, అలాగే బి.ఏ. గ్రూప్ నందు ఎల్.గంగాధర్ 2వ ర్యాంకును, వి.లారెన్స్ 7వ ర్యాంకును. బి.కామ్. గ్రూప్‌లో జి.హేమంత్ కుమార్ 21వ ర్యాంకును సాధించి ప్రతిభ కనబరిచారు. వీరిని ప్రిన్సిపాల్ సి.ప్రకాష్ బాబు, అధ్యాపకులు అభినందించారు.



## ఆరణి గెలుపు నగర అభివృద్ధికి నాంది



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** ఎన్డీఏ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి ఆరణి శ్రీనివాసులు గెలుపు నగర అభివృద్ధికి నాంది పలుకుతుందని బలిజ సేన రాష్ట్ర అధ్యక్షులు, జనసేన నాయకులు ఆర్కాట్ కృష్ణప్రసాద్ స్పష్టం చేశారు. ఆరణి శ్రీనివాసులు పుట్టినరోజు పురస్కరించుకొని బుధవారం వారి నివాసం వద్ద జనసేన నాయకులుతో కలిసి పుష్ప గుచ్చాలు అందించి ఘనంగా సత్కరించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఆర్కాట్ మాట్లాడుతూ ఆరణి శ్రీనివాసులు అత్యధిక మెజారిటీతో గెలుపొంది ఎన్డీఏ కూటమి ప్రభుత్వం లో మంత్రిగా అధికారం చేపట్టి నూతన అభివృద్ధితో పరిపాలన అందిస్తారని ఆకాంక్షించారు.

## శ్రీసిటీని సందర్శించిన జపాన్ కాన్సుల్ జనరల్

### - స్థానిక జపాన్ పరిశ్రమల ప్రతినిధులతో సమావేశం

**శ్రీసిటీ, మేజర్‌న్యూస్:** నూతనంగా నియమితులైన చెన్నైలోని జపాన్‌కాన్సుల్ జనరల్ తకాహాషి మునియో బుధవారం శ్రీసిటీని సందర్శించారు.శ్రీసిటీ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ (మార్కెటింగ్) ఆర్.శివశంకర్ ఆయనకు సాదర స్వాగతం పలికి, పారిశ్రామిక నగరం ప్రగతి, ప్రత్యేకతల గురించి సమగ్రమైన ప్రదర్శన ఇచ్చారు. అనంతరం శ్రీసిటీలోని జపనీస్ పరిశ్రమల అసోసియేషన్ సభ్యులతో కాన్సుల్ జనరల్ సమావేశమై చర్చించారు. ఇసుజు, ఐసన్, టీహెచ్‌కె పరిశ్రమలను సందర్శించి, అక్కడ పారిశ్రామిక కార్యకలాపాలను పరిశీలించారు.

## 22 నుండి లక్ష్మీనరసింహస్వామి వార్షిక ఉత్సవాలు



**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** చవటగుంట గ్రామంలో వెలసి ఉన్న లక్ష్మీనరసింహస్వామి జయంతి వార్షిక బ్రహ్మోత్సవాలు మే 22 నుంచి నిర్వహించనున్నట్లు ఆలయ ధర్మకర్త మిట్టపల్లి సుబ్రహ్మణ్యం రెడ్డి తెలియజేశారు. కార్యక్రమంలో స్వామివారి ఉత్సవ విగ్రహం ఊరేగింపు, దేవరఎద్దు ఊరేగింపు, సాంస్కృతి కార్యక్రమాలు, అన్నదాన కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. భక్తులందరూ పాల్గొని జయంతి ఉత్సవాల ను విజయవంతం చేయాలని కోరారు.

## తిరుమలలో చిరుత కలకలం



**తిరుపతి సిటీ, మేజర్‌న్యూస్:** తిరుపతి నుంచి తిరుమలకు వెళ్లే ఘాట్ రోడ్డులో చిరుత కనిపించింది. బుధవారం తెల్లవారు జామున భక్తుల కారుకు అడ్డగా వచ్చింది. దీనికి సంబంధించిన దృశ్యాలు సమీపంలోని సీసీ కెమెరాలో రికార్డయ్యాయి. ఈ నేపథ్యంలో భక్తులు అప్రమత్తంగా ఉండాలని, కాలి నడకన తిరుమలకు వెళ్లే మెట్ల మార్గంలో భక్తులు గుంపులుగా వెళ్లాలని అధికారులు సూచించారు.

## ఇరువర్గాల దాడులు కేసులు నమోదు

**పెళ్లకూరు, మేజర్‌న్యూస్:** మండలంలోని పెళ్ళకూరు మిట్టలో సాధారణ సార్వత్రిక ఎన్నికలు ముగిసిన తర్వాత ఇరు వర్గాలు దాడులకు పాల్పడ్డారు. అదే గ్రామానికి చెందిన అరుణ టీడీపీకి ఓటు వేశారని అక్కసుతో వైసిపి వర్గీయులు దాడులకు పాల్పడ్డారు. ఇదే క్రమంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి చెందిన మాజీ మహిళా వాలంటర్ మాలతీ పార్టీకి పనిచేస్తుందని అక్కసుతో తెలుగుదేశం పార్టీ వర్గీయులు దాడులకు పాల్పడ్డారు.ఇరు వర్గాలు దాడులకు పాల్పడినందుకు స్థానిక ఎస్ఐ కే.శ్రీకాంత్ కేసు నమోదు చేసారని తెలిపారు.

# హత్య రాజకీయాలకు తేరలేపి రెచ్చగొడుతున్న వైసీపీ

### సజ్జల సమావేశంతోనే రాష్ట్రంలో వైసీపీ దాడులు : తెలుగు యువత ఆరోపణ

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** ప్రశాంతతకు నిలయమైన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని హత్యా రాజకీయాలకు తెరలేపి వైసిపి రెచ్చగొడుతుందని, ఇది రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు సజ్జల రామకృష్ణారెడ్డి విలేకరుల సమావేశా అనంతరం రాష్ట్రవ్యాప్తంగా టిడిపి సానుభూతిపరులు, పార్టీకి చెందిన నాయకులు ఇళ్లపై, ప్రత్యక్ష దాడులకు దిగుతున్నారని తెలుగు యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రవి నాయుడు ఆరోపించారు. బుధవారం ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆధ్యాత్మిక నగరం మైన తిరుపతిలో హత్య రాజకీయాలు ఏంటని ప్రశ్నిస్తూ పోస్టర్లను ఆవిష్కరించి మాట్లాడారు. అసలు ఇది ఆంధ్ర రాష్ట్రమా లేక బీహార అనే విధంగా వైసీపీ వ్యవహరిస్తుందని, గతంలో ఎన్నడూ లేని విధంగా వైసీపీ ప్రభుత్వ హయాంలో హత్య రాజకీయాలకు తెరమీద తీసుకొస్తున్నారని మండిపడ్డారు. ప్రత్యర్థి అభ్యర్థులను చంపేస్తాం అనే ఆలోచన చాలా ప్రమాదకరమైందని దీనిపై ఎన్నికల సంఘం, డిజిపి, గవర్నర్ తక్షణమే స్పందించి లా అండ్ ఆర్డర్‌ను అదుపు చేయాలని కోరారు. పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం వద్ద ఏర్పాటు చేసిన స్ట్రాంగ్‌రూమ్ వద్దకు మారణాయుధాలతో అధికార వైసిపి పార్టీ నాయకులు ఎలా ప్రవేశించారని ప్రశ్నించారు. ఇది పూర్తిగా పోలీసుల నిర్లక్ష్యంతోనే జరిగిందన్నారు. పక్క ప్రణాళికతోనే పులివర్తి నానిని హత్య చేసేందుకు కుట్రతోనే వైసిపి గుండాలు మారనాయధాలతో స్ట్రాంగ్ వద్దకు చేరుకున్నారన్నారు. చంద్రగిరి ఎన్నికల అధికారిపై తమకు అనుమానాలు ఉన్నాయన్నారు. ఆయన తమ సామాజిక వర్గానికి చెందిన వారిగా, మహిళ యూనివర్సిటీలో కూడా ఆయన బంధువే ఉన్నతాధికారిగా ఉన్నారన్నారు. పోలీసులు ప్రజాస్వామ్యాన్ని రక్షించాలని అధికార పార్టీకి ఒక న్యాయం ప్రతిపక్షాలకు ఒక న్యాయంగా వ్యవహరించవద్దని నిష్పక్షపాతంగా ఉండాలన్నారు. భూమన కరుణాకర్ రెడ్డి పత్రిక విలేకరులను బెదిరిస్తూ వ్యాఖ్యలు చేయడం మంచి పద్ధతి కాదన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే డ్రగ్స్, గంజాయి కల్చర్‌ను పూర్తిగా అడ్డుపట్టు వేస్తామన్నారు. ఈ సమావేశంలో తెలుగు యువత పార్లమెంటు అధ్యక్షులు అక్షింతల కృష్ణ యాదవ్, తోటవాసు, రంజిత్ కుమార్, రఫీ, గోపి, సంతోష్, పవన్, నాగరాజు, గణేష్, సురేష్, శివ పాల్గొన్నారు.



## గ్రామీణ ప్రాంతాల్లోను ఎన్నికల బెట్టింగ్..!

**పెద్దపంజాణి, మేజర్‌న్యూస్:** ఏ పార్టీకి అధికారం కట్టబెట్టాలనే దానిపై ఏపీ జనం తమ తీర్పును ఇప్పటికే ఈవీఎంలలో నిక్షిప్తం చేసేశారు. ప్రస్తుతం ఏ ముగ్గురు కలిసినా.. ఎవరు గెలుస్తారనే దానిపై చర్చ నడుస్తూనే ఉంది. 2024 ఎన్నికల్లో గెలిచేది ఎవరు... కొత్త ప్రభుత్వం ఏర్పాటు చేసే పార్టీ ఏది... అనేవి మిలియన్ డాలర్ల ప్రశ్నగా మిగిలింది. పోలింగ్ శాతం పెరగడంపై జుట్టు పీక్కున్న కార్యకర్తలు, నేతలు ఇప్పుడు పోలింగ్ సరళి, లెక్కలతో బిజీబిజీ. ఇంతకీ ఎవరు గెలుస్తారు అన్నది మిలియన్ డాలర్ల ప్రశ్నగా మారింది. ఇదే అంశంపై గ్రామీణ ప్రాంతాల్లో సైతం బెట్టింగ్ కు తెరలేచింది. ఆంధ్రప్రదేశ్ శాసనసభ ఎన్నికల పోలింగ్ ముగిసింది. ఏపీ ఎన్నికల్లో ఎవరు గెలుస్తారనే దానిపై ఇప్పటికే బెట్టింగ్ మొదలైపోయింది. క్రికెట్ నుంచి కబడ్డీ దాకా ప్రతిదానిపైనా బెట్టింగ్ కాసే.. మన బెట్టింగ్ బంగార్రాజులు ఏపీ ఎన్నికలపైనా గ్రామీణ ప్రాంతాల్లో సైతం పందేలు కాస్తున్నారు. ఏపీ ఎన్నికల్లో ఏ పార్టి గెలుస్తుంది.. ఏ అభ్యర్థికి ఎంత మెజారిటీ వస్తుందనే దాని నుంచి మొదలుకుని.. సీట్ల సంఖ్య వరకూ ప్రతి అంశంపైనా గ్రామాల్లో పందేలు కాస్తున్నారు. ఏపీ ఎన్నికలకు సంబంధించి ముఖ్యంగా వైఎస్‌ఆర్సిపి, తెలుగుదేశం, జనసేన నాయకుల పోటీ చేస్తున్న నియోజకవర్గాలలో మెజారిటీపై పందేలు కాస్తున్నట్లు సమాచారం. పోలింగ్ తేదీవరకూ ప్రచారాన్ని సైతం ప్రధాన పార్టీలన్నీ పోటాపోటీగా నిర్వహించాయి. దీంతో ఏ పార్టీ గెలుస్తుందనేదానిపై ప్రస్తుతం సర్వత్రా ఆసక్తి నెలకొంది.

### ఎన్నికల కోడ్ ఉన్నందున

## సమావేశాలు నిషేధం



**గూడూరు, మేజర్‌న్యూస్:** ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున సభలు, సమావేశాలకు అనుమతిలేదని డిఎస్పీ సూర్యనారాయణ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం ఉదయం నిర్వహించిన విలేకరుల సమావేశంలో డిఎస్పీ మాట్లాడుతూ జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఉత్తర్వుల మేరకు సభలు, సమావేశాలు, ధర్నాలు, ర్యాలీ లను నిషేధించినట్లు డిఎస్పీ తెలిపారు. 144, 30 పోలీస్ యాక్ట్ అమల్లో ఉందని ఆయన గుర్తు చేశారు. ఉత్తరర్వులను ఎవరైనా అతిక్రమిస్తే చట్టపంమైన చర్యలు ఉంటాయని గూడూరులో స్పష్టం చేశారు.

# గోల్డ్ మెడల్ సాధించిన ఆణిముత్యం ప్రిస్కిల్లా

**ఓజిలి, మేజర్‌న్యూస్:** కష్టపడి చదివితే ఉన్నతశిఖరాలకు చేరుకోవచ్చని గోల్డ్ మెడల్ సాధించినిరూపించింది. పట్టుదలతో చదివి అనుకున్నది అవ్వాలని ఆశించడమే కాదు అందుకు శ్రమించి, పట్టుదలతో సాధించగలం అని నిరూపించింది. లక్ష్య సాధనపైనే దృష్టి సారించింది. కృషి, పట్టుదలతో చదివింది. మారుమూల గ్రామంలో పుట్టి కష్టపడి చదివి ఓజిలి గ్రామానికి వన్నె తెచ్చింది. తల్లిదండ్రుల సహకారంతో, అన్నయ్య మార్గ దర్శకంలో కష్టపడి ఇష్టంగా చదివింది. తల్లి దండ్రులు, అన్న, అక్క, పెద్దల ప్రోత్సాహంతో ముందుకు కదిలింది. అకుంఠిత దీక్షతో చదివింది. చివరకు విక్రమ సింహపురి యూనివర్సిటీలో ఎనిమిదవ కాన్వకేషన్ గోల్డ్ మెడల్ సాధించింది. ఆమె సూళ్లూరుపేట నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ టీఎన్టీయూసీ అధ్యక్షులు యువ నాయకులు మంగళ పూరి ఫ్రాంక్లిన్ చెల్లెలు ప్రిస్కిల్లా. విక్రమసింహపురి యూనివర్సిటీలో గోల్డ్ మెడల్ సాధించి ఆణిముత్యంలా మెరిసింది. విక్రమ సింహపురి యూనివర్సిటీ 8వ కాన్వొకేషన్ గోల్డ్ మెడలిస్టగా విక్రమ సింహపురి యూనివర్సిటీలో అత్యుత్తమ ప్రతిభ కనబర్చి ప్రిస్కిల్లా గోల్డ్‌మెడల్స్‌కు ఎంపిక అయింది. ఓజిలి మండలంకు చెందిన ప్రిస్కిల్లాకు విక్రమ సింహపురి యూనివర్సిటీ 8వ కాన్వొకేషన్ గోల్డ్ మెడలిస్టగా ఎంపిక కావడం పట్ల కళాశాల అధ్యాపకులు, తెలుగుదేశం పార్టీనాయకులు ప్రజా ప్రతినిధులు, అధికారులు ప్రత్యేకంగా అభినందించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఈనెల 22వ తారీకున జరగబోవు కాన్వొకేషన్ లో గవర్నర్ చేతుల మీదుగా గోల్డ్ మెడల్ బహుకరించడం జరుగుతుందని తెలిపారు.



## సింహావాహనంపై మృత్యుంజయుడు



**చౌడేపల్లి, మేజర్‌న్యూస్:** మండల కేంద్రంలోని మృత్యుంజయేశ్వర స్వామి వారి ఆలయంలో జరుగుతున్న బ్రహ్మోత్సవాలలో భాగంగా శివపార్వతులను సింహావాహనంపై పురవీధులలో ఊరేగించారు. ఉత్సవమూర్తులకు వీధులలో ప్రతి ఇంట వారు పూజలు నిర్వహించారు.

## గ్యారంపల్లికి ఎంపికైన విద్యార్థి



**కార్వేటి నగరం, మేజర్‌న్యూస్:** కార్వేటినగరం మండలం గాజంకీ పంచాయతీ పరిధిలో ఉన్న గాజంకి దళితవాడ గ్రామంలో ఉన్న మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో 4 తరగతి చదువుతున్న భాను ప్రకాష్ విద్యార్థి గత నెలలో ఏపీఆర్ఎస్ సెట్ 2024- 25 సంవత్సరంలో జరిగిన పరీక్షల్లో 100 మార్కులు గాను 80 సాధించినట్లు ప్రధానోపాధ్యాయురాలు రూప తెలిపారు. ఆమె మాట్లాడుతూ ఏపీ రెసిడెన్షియల్ విద్యాలయం గ్యారంపల్లి ఓపెన్ క్యాటగిరిలో సీటు వచ్చినట్లు ఆమె తెలిపారు. గ్యారంపల్లి విద్యార్థి ఎంపిక పట్ల వారి తల్లిదండ్రులను ప్రధానోపాధ్యా పాధ్యాయులను గ్రామస్తులు అభినందించారు.

## మాజీ కౌన్సిలర్ బాలాజీ జన్మదిన వేడుకలు

**పలమనేరు, మేజర్‌న్యూస్:** స్థానిక పిఆర్ కార్యాలయం వద్ద బుధవారం టిడిపి నాయకుడు ఏరుగుత్తి బాలాజీ 58వ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. అనంతరం కేక్ కట్ చేసి స్నేహితులకు శ్రేయోభిలాషులకు మిత్రులకు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు లక్ష్మీపతి యాదవ్, ప్రదీప్, బిఆర్‌సి కుమార్, విజయ్ కుమార్, ఇంతియాజ్, శ్యామ్, గడ్డం శివ, చంద్ర, అనిల్ యాదవ్, లక్ష్మీ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



## సొంతఖర్చులతో మరమ్మతులు చేయిస్తా

**చౌడేపల్లి, మేజర్‌న్యూస్:** ప్రముఖ పుణ్యక్షేత్రం బోయకొండలో వర్షం కారణంగా దేవస్థాన కార్యాలయంలో ప్రమాదవశాత్తూ షార్ట్ సర్క్యూట్ జరగడం చాలా దురదృష్టకరం! వీలైనంత త్వరగా కార్యాలయాన్ని పునరుద్ధరించడానికి చర్యలు చేపడుతున్నాం. విద్యుత్ సమాగ్రి, సిసి కెమెరాల సమాగ్రి, ఫర్నిచర్, పెయింటింగ్ మొదలైన వాటికి సుమారు రూ.3 లక్షల ఖర్చు కావచ్చని ప్రాథమిక అంచనా వేయడమైనది. ఈ సందర్భంగా కార్యనిర్వాహణాధికారి చంద్రమౌళి మాట్లాడుతూ ఈ సంఘటన నన్ను ఎంతగానో బాధించింది. ప్రకృతి వైపరీత్యాలు సహజం! అయినప్పటికీ దీనిని నా బాధ్యతగా స్వీకరించి దీనికి అయ్యే ఖర్చును దేవస్థానంపై మోపకుండా నా స్వంత డబ్బుతో పునరుద్ధరిస్తానని మనవి చేస్తున్నానని ఆయన పేర్కొన్నారు.



## ఆరణికి పుట్టినరోజు శుభాకాంక్షలు

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** ఎన్డీఏ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి ఆరణి శ్రీనివాసులు పుట్టినరోజు సందర్భంగా బుధవారం వారి నివాసం వద్ద తిరుపతి నియోజకవర్గం జనసేన ఎన్నికల పరిశీలకులు కూరగాయల లక్ష్మీపతి పుష్పగుచ్ఛన్ని అందించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఇందులో జనసేన నాయకులు వెన్నెల కృష్ణ ఉన్నారు.



# ఘనంగా దశరథాచారి జన్మదినం వేడుకలు

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి గుమ్మడిపూడి దశరథ ఆచారి జన్మదిన వేడుకలు బుధవారం పట్టణం శ్రీకాళహస్తి టిడిపి కార్యాలయంలో పార్టీ శ్రేణులు కార్యకర్తలు మిత్రులు శ్రేయోభిలాషులు ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా మాజీ మంత్రి కీర్తి శేషులు బొజ్జల గోపాల కృష్ణారెడ్డి సతీమణి బొజ్జల బృందమ్మ. జంగాలపల్లి తులసీరామ్ ఆధ్వర్యంలో భారీ కేక్ కటింగ్ నిర్వహించారు. బృందమ్మ మాట్లడుతూ దశరథ ఆచారి మా యొక్క కుటుంబ శ్రేయోభిలాషులని ఇలాంటి పుట్టినరోజు వేడుకలను ఘనంగా మరెన్నో జరుపుకోవాలని కోరారు. దశరథ ఆచారి మాట్లాడుతూ ఈ నెల 13 తారీఖున సార్వత్రిక ఎన్నికల సంగ్రామంలో



బొజ్జల వెంకట సుధీర్‌రెడ్డి అత్యధిక మెజారిటీతో గెలుపొందుతారని అదేవిధముగా వారి తండ్రి బొజ్జల గోపాలకృష్ణారెడ్డి ఆశయాలను నెరవేర్చుతారని తండ్రికి తగ్గ వారసుడిగా నిలుస్తారని వారు తెలిపారు ఈ యొక్క కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు చెలికంపాపి రెడ్డి, ముని రాజానాయుడు, చెంచయ్య నాయుడు, ప్రకాష్ నాయుడు, మిన్నల్ రవి, వాకచర్ల గుర్రప్పశెట్టి, ముని రాజా యాదవ్, కాసరం రమేష్,వజ్రం, కిషోర్, సుబ్బయ్య, పోలూరు శ్రీనివాసులు రెడ్డి, కన్నావరం హరి బాబు, యాదగిరి, చింత గింజల సునీల్ కుమార్, మణికంఠ, వివేక్, కిరణ్, సంజాకుల మురళి, మస్తాన్ తదితరులు పాల్గొన్నారు.

## నానికి యస్సీవీ నాయుడు పరామర్శ

**శ్రీకాళహస్తి మేజర్‌న్యూస్:** చంద్రగిరి వైసీపీ నాయకుల దాడిలో గాయపడి విశ్రాంతి తీసుకుంటున్న చంద్రగిరి నియోజకవర్గం టిడిపి పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నానిని శ్రీకాళహస్తి నియోజకవర్గం మాజీ శాసన సభ్యులు, ప్రస్తుత టిడిపి పార్టీ శ్రీకాళహస్తి, సత్యవేడు నియోజకవర్గాల ఇంచార్జి యస్సి. వి నాయుడు బుధవారం తిరుపతి పులివర్తి నాని నివాసంలో ఆయనను కలిసి పరామర్శించారు. అనంతరం పులివర్తి నాని సతీమణి పులివర్తి సుధా రెడ్డిని కలిసి ధైర్యం చెప్పారు. యస్సి. వి నాయుడుతో పాటు స్కిట్ కళాశాల మాజీ చైర్మన్ గురు దశరదన్, తాళ్లపాక దాము, ఉమ్మడి చిత్తూరు జిల్లా గ్రంథాలయ చైర్మన్ కన్నయ్య నాయుడు, కొణతనేరి సర్పంచ్ బాలాజీ నాయుడు, ఆలత్తూరు ఎక్స్ సర్పంచ్ చెంచు రామా నాయుడు, తదితరులు పరామర్శించారు.



## గర్భిణీని పరామర్శించిన నెలవల



**పెళ్లకూరు, మేజర్‌న్యూస్:** మండలంలోని పెళ్లకూరు మిట్ట గ్రామానికి చెందిన అరుణ ఎన్నికల రోజున టీడీపికి ఓటు వేశారని వైసిపీ వర్గీయలు ఆమెపై దాడికి పాల్పడ్డారు. దీంతో ఆమె తీవ్ర అస్వస్థకు గురై హాస్పిటల్‌లో చికిత్స తీసుకొని ఇంటి దగ్గర విశ్రాంతి తీసుకుంటున్న సమయంలో సమాచారం అందుకున్న సూళ్లూరుపేట నియోజకవర్గ టీడీపి ఇంచార్జి నెలవల సుబ్రహ్మణ్యం ఆమెను పరామర్శించారు. ఆయన మాట్లాడుతూ రానున్న ఎన్నికల ఫలితాలలో సూళ్లూరుపేట నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ జెండా విజయకేతనం ఎగరవేస్తుందని వారు ధీమా వ్యక్తం చేశారు. సార్వత్రిక ఎన్నికల్లో మండలంలో తెలుగుదేశం పార్టీ కోసం కృషి చేసిన ప్రతి ఒక్కరికి ప్రతి ఒక్కరికి ఆయన ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో సూళ్లూరుపేట నియోజకవర్గ టీడీపి ఎమ్మెల్యే అభ్యర్థి నెలవల విజయ్ శ్రీ, మండల అధ్యక్షులు సంచి కృష్ణయ్య, జిల్లా ఉపాధ్యక్షులు వేలూరి మురళికృష్ణా రెడ్డి, టీడీపి సీనియర్ నాయకులు పేరం రమేష్ నాయుడు, పేరం మధు నాయుడు, నాయకులు శిరసనంభేటీ చైతన్య కృష్ణా రెడ్డి, దామెర ప్రసాద్ నాయుడు, దేవారెడ్డి నాగేంద్ర ప్రసాద్ రెడ్డి, కందమూడి శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి జన్మదినం వేడుకలు

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రీజినల్ కోఆర్డినేటర్ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి సమక్షంలో శ్రీకాళహస్తి శాసన సభ్యులు బియ్యపు మధుసూదన్ రెడ్డి జన్మదిన వేడుకలు నిర్వహించారు. శ్రీకాళహస్తి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బియ్యపు మధుసూదన్ రెడ్డి జన్మదినవేడుకలను పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి సమక్షంలో తిరుపతి జిల్లా వైఎస్ఆర్ పార్టీ నాయకులు. నియోజకవర్గ నాయకులు ఘనంగా నిర్వహించారు. పెద్దిరెడ్డి రామచంద్ర రెడ్డి కేక్ కట్ చేయించి బియ్యపు మధుసూదన్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తిరుమల్ రెడ్డి, విరుపాక్షి జయచంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## గంగ జాతరకు అవసరమైన ఏర్పాట్లు

**- కమిషనర్ అదితి సింగ్**



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** తిరుపతి గ్రామ దేవత శ్రీతాతయ్యగుంట గంగమ్మ జాతరకు అవసరమైన అన్ని సౌకర్యాలును మున్సిపల్ కార్పొరేషన్ ద్వారా ఏర్పాటు చేస్తామని కమిషనర్ అదితి సింగ్ తెలిపారు. వారం రోజులు పాటు సాగే జాతరకు సంబంధించిన అన్ని ఏర్పాట్లు చేపట్టాలని నగర పాలక సంస్థ అన్ని విభాగాల అధిపతులకు ఆదేశాలు ఇచ్చారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ కార్పొరేషన్ ద్వారా శానిటేషన్ నిర్వహణ కోసం ఆలయ పరిసర ప్రాంతాలు, చుట్టుపక్కల పారిశుధ్యం మెరుగు కోసం చర్యలు చేపట్టాలని, బ్లీచింగ్ చల్లించాలని, డస్ట్ బిన్లు ఏర్పాటు చేయించాలని, అదేవిధంగా మెడికల్ క్యాంప్, అంబులెన్స్ కూడా ఏర్పాటు చేయించాలని కార్పొరేషన్ మెడికల్ ఆఫీసర్ యువ అన్వేష్ రెడ్డికి, అదే విధంగా శానిటేషన్ సూపర్వైజర్లు చెంచయ్య, సుమతిలను ఆదేశించారు. ఆలయ పరిసరాల్లో భక్తులకు త్రాగునీరు ఏర్పాట్లకు, చక్కటి నిర్వహణకు కార్పొరేషన్ సూపరింటెండెంట్ ఇంజనీర్ మోహన్, మున్సిపల్ ఇంజనీర్ చంద్రశేఖర్ ప్రత్యేక చర్యలు చేపట్టాలన్నారు. ఆలయం వద్ద లైటింగ్ ఏర్పాటు చేయాలని, స్ట్రీట్ లైట్లు అన్ని వెలిగేలా చూడాలని ఎలక్ట్రికల్ ఇంజనీర్లు సుబ్బరామయ్య, నరేంద్రలను ఆదేశించారు. ఆలయం వద్ద ముందు జాగ్రత్తల కోసం అగ్ని నిరోధక చర్యల కోసం ఏర్పాట్లు చేయాలని మున్సిపల్ ఫైర్ అధికారులు శ్రీనివాసరావు, శ్రీనాథ్ రెడ్డిలకు సూచించారు. ఆలయ పరిసరాల్లో భక్తులకు ఇబ్బందులు కల్గించే ఆక్రమణలను తొలగించాలని టౌన్ ప్లానింగ్ అధికారులు శ్రీనివాసులు రెడ్డి, బాలసుబ్రమణ్యంను, జాతర ముగింపు 21న మంగళవారం అమ్మవారి విశ్వరూప దర్శనం కోసం భక్తులకు ఇబ్బందులు లేకుండా ప్రత్యేక చర్యలు తీసుకొని అవసరమైన అన్ని రకాల సౌకర్యాలను కల్పించాలని కమిషనర్ అన్ని విభాగాల అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కమిషనర్ చరణ్ తేజ్ రెడ్డి, సూపరింటెండెంట్ ఇంజనీర్ తిరుమాలిక మోహన్ పాల్గొన్నారు.

## మచ్చలేని చంద్రగిరిని భ్రష్టు పట్టిస్తున్న చెవిరెడ్డి

**- చరిత్ర కలిగిన చంద్రగిరిని**

**చెవిరెడ్డి హత్య రాజకీయాలకు తెరలేపారు : టిడిపి ఆరోపణ**




**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్ :** ఏళ్ల చరిత్ర గలిగిన చంద్రగిరి కోటకు ఎంతో ప్రతిష్టాత్మకమైన పేరుందని, మచ్చలేని చంద్రగిరిని చెవిరెడ్డి హత్యా రాజకీయాలతో భ్రష్టు పట్టిస్తున్నారని తెలుగుదేశం పార్టీ తిరుపతి పార్లమెంట్ అధ్యక్షులు నరసింహ యాదవ్ ఆరోపించారు. గతంలో ఎన్నడూ లేని విధంగా చంద్రగిరి చరిత్రను మంటగలుపుతూ చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్ రెడ్డి హత్యా రాజకీయాలకు తెరలేపి మరకలు అంటించారని విమర్శించారు. బుధవారం ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం ఆయన మాట్లాడారు. ఎన్నడూ లేని విధంగా చంద్రగిరి నియోజకవర్గంలో అధికార దాహంతో చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి కుట్ర రాజకీయాల్లో చేస్తూ ఏకంగా ప్రతిపక్ష పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిని పథకం ప్రకారమే అంతం చేసేందుకు తెర లేపడం మంచి పద్ధతి కాదన్నారు. ఎన్నికల్లో కీలక ఘట్టమైన ఈవీఎంల భద్రతకు అధికారులు ప్రాధాన్యత కల్పించకుండా ఈవీఎం లను భద్రపరిచే స్ట్రాంగ్ రూములు పరిశీలించడానికి వెళ్లిన టిడిపి చంద్రగిరి ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నానిపై, ఆయన వ్యక్తిగత గన్ మెన్ పై మారణాయుధాలతో దాడి చేయడం దేనికి సంకేతం అన్నారు. ఈ ఘటనపై పార్లమెంట్ అధ్యక్షుడి హోదాలో కేంద్ర ఎన్నికల సంఘానికి, రాష్ట్ర ఎన్నికల సంఘానికి, డీజీపీకి లేఖ రాశానన్నారు. ఇంత జరుగుతున్న హింసాత్మక ఘటనలను చిత్రీకరించడానికి వెళ్లిన మీడియా ప్రతినిధులు విలేకరులపై కూడా రెడ్డి సామాజిక వర్గానికి చెందిన పోలీసు అధికారి ఆదేశాలతో సిఆర్పిఎఫ్ బలగాలు లాఠీలతో తెగబడడం గాయపరచడం మంచి పద్ధతి కాదన్నారు. సమాజంలో బాధ్యతాయుతమైన గురుతర బాధ్యతను మోస్తున్న జర్నలిస్టులపై లాటి చార్జి చేయడం దారుణమన్నారు. గెలుపు ఓటములు అనేవి రాజకీయాలలో సహజం అని, దాన్ని వ్యక్తిగతంగా తీసుకొని ప్రత్యర్థి పార్టీ నాయకులను టార్గెట్ చేస్తూ కేసులు పెట్టడం, దాడులు చేయించడం మంచి పద్ధతి కాదన్నారు. నాని ఘటనలో గాయపడిన గన్ మెన్ ధరణి విషయంలో పోలీస్ అసోసియేషన్ స్పందించాలన్నారు. జర్నలిస్టులో విషయంలో పోలీసులు స్పందించి వారికి స్వేచ్ఛాయుత వాతావరణంలో విధులు నిర్వహించుకునే లాగా పరిస్థితులు కల్పించాలన్నారు. ఈ విలేకరుల సమావేశంలో టిడిపి బీసీ నేత జగన్నాథం, మనోహరాచారి, రామారావు, లోకేష్ పాల్గొన్నారు.

## ఉద్యోగుల జడ్పీ భవిష్య నిధికి వడ్డీ జమ చేయాలి

**- జడ్పీ సీ.ఈ.ఓ గ్లోరియా కు యు.టి.ఎఫ్**

**చిత్తూరు జిల్లా శాఖకు విజ్ఞప్తి**



జడ్పీ సీఈవోకు వినతిపత్రం సమర్పిస్తున్న యు.టి.ఎఫ్ నాయకులు

**చిత్తూరు అర్బన్ మేజర్ న్యూస్:** జడ్పీ ఖాతా దారులకు గత మూడు సంవత్సరములుగా వడ్డీ జమ చేయాలని యు టి ఎఫ్ చిత్తూరు జిల్లా శాఖ పక్షాన బుధవారం స్థానిక జిల్లా కార్యాలయంలోని జడ్పీ సీఈవో చాంబర్ నందుసీ.ఈ.ఓ గ్లోరియా కు వినతి పత్రం సమర్పించారు. ఉమ్మడి చిత్తూరు జిల్లా పరిధి లో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగ, ఉపాధ్యాయుల జడ్పీ పిఎఫ్ ప్రావిడెంట్ ఫండ్ కు సంబంధించి 2019-2020 నుండి నేటి వరకు ఎవరి ఖాతాలో ఎంత సొమ్ము ఉన్నది ఏ ఏ సంవత్సరంలో వడ్డీని జమ చేశారనే వివరాలు లేకసతమతమవుతున్నారు. ఎప్పుడు ప్రాతినిధ్యం చేసిన వెబ్సైట్ పనిచేయడం లేదంటున్నారు, కానీ ఇంతవరకు ఎలాంటి పురోగతి లేదు, జిల్లా పరిషత్ సీఈఓలను సమాచారం కోరిన పంచాయత్ రాజ్ అండ్ రూరల్ డెవలప్మెంట్ కమిషనర్ 2021-22, 2022-23, 2023-24 ఆర్థిక సంవత్సరాలకు వడ్డీ ని మంజూరు చేయుటకు తగు చర్యలు తీసుకోవాలని కోరడం జరిగిందన్నారు. ఇప్పటికైనా సంబంధిత ఉద్యోగ ఉపాధ్యాయులకు 2019 నుంచి నేటి వరకు బూస్టర్ స్కీం కింద వడ్డీ జమ చేసి ఎవరి ఖాతాలో ఎంత నగదు నిల్వ ఉందో వివరాలను సమగ్రంగా తెలియపరచాలని విజ్ఞప్తి చేయడం జరిగింది. సీఈఓ మాట్లాడుతూ ఉద్యోగ ఉపాధ్యాయుల సమగ్ర వివరాలను తెప్పించుటకు గూగుల్ ఫార్మ్ ద్వారా సమాచారం డిడిఓ ల నుండి తెప్పించడానికి తగిన ఏర్పాట్లు చేశామన్నారు. త్వరలోనే చర్యలు తీసుకుంటామన్నారు. ఏపిజిఎల్ఐ కార్యాలయంలో ఉన్న సమస్యలను ప్రాతినిధ్యం చేయడం జరిగింది. జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయంలో డిఈ ఓసి. దేవరాజు ని కలిసి ఇటీవల జరిగిన పదవ తరగతి మూల్యాంకన సొమ్మును ఉపాధ్యాయులకు మంజూరు చేయాలని కోరడం జరిగిందన్నారు, జడ్పీ కార్యాలయం లో ఉన్న వివిధ సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి జీవి రమణ, జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎం.సోమశేఖర్ నాయుడు, ఎన్ మణి గండన్, కార్యదర్శులు డి.ఏకాంబరం, ఎం.పార్థసారథి తదితరులు పాల్గొన్నారు.

## నగర ప్రజలపై గంగమ్మ ఆశీస్సులు ఉండాలి : ఆరణి

**- తిరుపతి గ్రామ దేవత గంగమ్మను దర్శించుకున్న ఆరణి కుటుంబం**

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** తిరుపతి నగరం ప్రశాంతంగా ఉండాలని, నగర ప్రజలపై గంగమ్మ ఆశీస్సులు ఉండాలని తిరుపతి గ్రామ దేవత శ్రీ తాతయ్యగుంట గంగమ్మను వేడుకున్నట్లు ఎన్డీఏ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి ఆరణి శ్రీనివాసులు ఆకాంకించారు. ఆరణి శ్రీనివాసులు పుట్టినరోజు పురస్కరించుకుని కోరిన కోరికలు తీర్చే తిరుపతి గ్రామ దేవత శ్రీతాతయ్యగుంట గంగమ్మను సతీసమేతంగా ఆరణి శ్రీనివాసులు బుధవారం దర్శించకున్నారు. ఆలయ అర్చకులు ఆరణి దంపతుల పేరిట అర్చన చేసి గంగమ్మ దీవెనలు అందించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ ఎన్నికల కారణంగా జాతర ఆలస్యమైనా ప్రజలు భక్తి శ్రద్ధలతో జరుపుకుంటుండటం సంతోషంగా ఉందన్నారు. రాబోయే రోజుల్లో తిరుపతి మహర్దశ మారాలని గంగమ్మను కోరుకున్నట్లు తెలిపారు. టిడిపి నాయకులు ఈతమాకుల హేమంత్ కుమార్ యాదవ్, ధరణి యాదవ్ గంగమ్మ ఆలయంలో ఆరణి శ్రీనివాసులును శాలువుతో సత్కరించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కుటుంబ సమేతంగా ఆరణి శ్రీనివాసులు తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు.





## పులివర్తి నానిని పరామర్శించిన మాజీమంత్రి

**పలమనేరు, మేజర్‌న్యూస్:** వైకాపా రౌడీ మూకల దాడిలో గాయపడిన చంద్రగిరి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అభ్యర్థి పులివర్తి నానిని మాజీ మంత్రి అమర్నాథరెడ్డి బుధవారం పరామర్శించారు. తిరుపతి శ్రీ పద్మావతి మహిళా వర్సిటీలో స్ట్రాంగ్ రూమ్ పరిశీలనకు మంగళవారం వెళ్ళిన పులివర్తి నానిపై విచక్షణారహితంగా దాడి చేయడంతో ఆయన గాయపడి అపస్మారక స్థితికి చేరుకోవడం స్విమ్స్‌కు తరలించారు. అక్కడ చికిత్స పొందుతున్న ఆయనను మాజీ మంత్రి అమర్నాథరెడ్డి, చిత్తూరు ఎంపీ అభ్యర్థి దగ్గుమళ్ళ ప్రసాదరావు, పూతలపట్టు ఎమ్మెల్యే అభ్యర్థి మురళి తదితరులు కలసి పరామర్శించారు. అనంతరం మీడియా సమావేశంలో మాట్లాడుతూ... దాడిని ఆయన ఖండించారు. ప్రజాస్వామ్యంలో ఇలాంటి దాడులు హేయమైన చర్యగా ఆయన పేర్కొన్నారు. పోలీసుల వైఫల్యం వల్లే ఈ దాడి జరిగిందని దాడికి కారణమైన వారిని వెంటనే అరెస్టు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. అలాగే నియోజకవర్గ పరిధిలోని బైరెడ్డిపల్లి మండలం బాపలనత్తం గ్రామంలో వైకాపా నేతల దాడిలో గాయపడిన టిడిపి కార్యకర్తను మాజీ మంత్రి అమర్నాథ రెడ్డి బుధవారం పరామర్శించారు. తిరుపతి రుయాలో చికిత్స పొందుతున్న కేశవులను బుధవారం మాజీ మంత్రి కలసి పరామర్శించారు. అనంతరం ఆరోగ్య పరిస్థితిపై వైద్యులను అడిగి తెలుసుకుని మెరుగైన చికిత్స అందించాలని ఆయన సూచించారు.



జనం కోసమే
సూర్య
ఇన్‌చార్జ్‌లు కావలెను
నేటి దినపత్రిక సూర్యలో జర్నలిజంలో ఆసక్తి కలవారు తిరుపతి జిల్లాలోని సూళ్లూరుపేట, వెంకట గిరి, గూడూరు నియోజక వర్గాలకు ఇంచార్జులు కావలెను.
మరిన్ని వివరాల కొరకు కింద కనబరచిన వారిని సంప్రదించగలరు.
కె.సురేష్‌బాబు (బ్రాంచ్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 9346318232
ఎన్.లక్ష్మినారాయణ (రీజనల్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 6301107116

జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు, ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం.
మరింత సమాచారం అందించాల్సిన వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్త ంగా తెలియచేయాలని, మీకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని తెలియచేస్తున్నాం.
కె.సురేష్‌బాబు (బ్రాంచ్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 9346318232
ఎన్.లక్ష్మినారాయణ (రీజనల్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 6301107116

ఎన్.లక్ష్మినారాయణ రీజనల్ మేనేజర్, ఫోన్ నెం... 63011 07116, కె. సురేష్ బాబు బ్రాంచ్ మేనేజర్, ఫోన్ నెం... 93463 18232

## ఆరణికి శుభాకాంక్షలు తెలిపిన కూటమి నేతలు

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** ఎన్డీఏ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి ఆరని శ్రీనివాసులుకు ఎన్డీఏ కూటమి నేతలు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. బుధవారం ఆరణి పుట్టినరోజు పురస్కరించుకొని టిడిపి టౌన్ బ్యాంకు మాజీ డైరెక్టర్ మునిరామయ్య శాలువతో సత్కరించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. అలాగే జన సేన పార్టీ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు డాక్టర్ హరి ప్రసాద్ ప్రత్యేకంగా అభినందనలు తెలుపుతూ పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. వారు మాట్లాడుతూ శ్రీవారి కటాక్షలతో జరిగిన ఎన్నికలలో విజయం సాధించి డబుల్ ఇంజన్ ప్రభుత్వంలో ప్రజలకు సంక్షేమ పాలన అందించాలని ఆకాంక్షించారు. బాలసుబ్రమణ్యం, నీలిమ, చిందు, జయ, చిన్నబ్బ, మల్లీ, నాగభూషణం శుభాకాంక్షలు తెలిపిన వారిలో ఉన్నారు.



## గంగమ్మను దర్శించుకున్న ఎమ్మెల్యే భూమన



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** తిరుపతి గ్రామ దేవత తాతయ్యగుంట గంగమ్మను ఎమ్మెల్యే భూమన కరుణాకర్ రెడ్డి దర్శించుకున్నారు. గంగ జాతర ఉత్సవాల సందర్భంగా మొదటి రోజు బుధవారం రాత్రి గంగమ్మను దర్శించుకుని మొక్కులు చెల్లించు కున్నారు. మేయర్ డాక్టర్ శిరీష, టౌన్ బ్యాంకు మాజీ చైర్మన్ వెంకటేష్ రెడ్డి వైసీపీ నాయకులు ఉన్నారు.

## టీడీపీ కార్యకర్తలకు అండగా ఉంటాం : సునీల్ కుమార్

**వాకాడు, మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని నిడుగుర్తి పంచాయతీలో 13వ తారీఖున జరిగిన ఎన్నికలలో ఓటు వేసేందుకు గొల్లపాలెం గ్రామానికి చెందిన టిడిపి కార్యకర్త లింగారెడ్డి వెంకట కృష్ణారెడ్డి నిడిగుర్తి పోలింగ్ బూత్ వద్ద క్యూలైన్‌లో నిలబడి అస్వస్తతకుగురి అవ్వడంతో టిడిపి నాయకులు వెంటనే నిడుగుర్తి వైద్యశాలకు తీసుకుని వెళ్ళగా ఆయనకు మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్ సూచించడంతో తిరుపతిలోని ఒక వైద్యశాలకు తీసుకుని వెళ్లారు.ఆయన ఆసుపత్రిలోనే చికిత్స పొందుతూ మంగళవారం మృతి చెందడంతో టిడిపి అభ్యర్థి పాశిం సునీల్ కుమార్ ఆ కుటుంబానికి రూ.20వేలు నగదును దహన సంస్కారాల నిమిత్తం బుధవారం నిడుగుర్తి టిడిపి నాయకులు తిపలపూడి రమణయ్య, విజయరత్నం చేతులు మీదగా వెంకటకృష్ణారెడ్డి అల్లుడు వెంకట చలమారెడ్డికి ఆయన గృహంలో టిడిపి అభ్యర్థి సునీల్ కుమార్ అందించిన నగదును అంద జేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు విజయ్ ల్ రెడ్డి,మీజూరు ధనంజయ్య,మల్లపు కిషోర్, తిపలపూడి నాగరాజు టిడిపి నాయకులు కార్యకర్తలు ఉన్నారు.



## టీడీపీ నాయకురాలుకి నివాళులు

**ఐరాల, మేజర్‌న్యూస్:** పూతలపట్టు నియోజకవర్గం, తవణంపల్లె మండలం, తెల్లగుండ్లపల్లె గ్రామంలో ఆకస్మికంగా మృతి చెందిన తెల్లగుండ్లపల్లె టిడిపి నాయకురాలు ద్రాక్షాయణీ భౌతికకాయంను పూతలపట్టు టిడిపి, జనసేన, బిజేపి పార్టీలు బలపరి చిన ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ కలికిరి మురళిమోహన్ సందర్శించి నివాళులు అర్పించారు. అనంతరం మృతురాలి కుటుంబ సభ్యులను మురళిమోహన్ పరామర్శించారు. ఈ కార్యక్రమంలో పూతలపట్టు టిడిపి, జనసేన, బిజేపి పార్టీలు బలపరిచిన ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ కలికిరి మురళిమోహన్, క్లస్టర్ ఇంఛార్జ్ ఎం.ఆర్.సీ మోహన్ నాయుడు,బీసీ నాయకులు పట్నం గోపి, మాజీ తెలుగు యువత అధ్యక్షులు కిరణ్ చౌదరి తదితరులు పాల్గొన్నారు.



## అపరిశుభ్ర వాతావరణంలో మంచి నీటి పంపు

**పాకాల, మేజర్‌న్యూస్:** పాకాల మండలం దామలచెరువు గ్రామం. స్థానిక మౌలాలిపేటలో వంక మిట్టలో ఉన్న చేతి బోరు పంపు అపరిశుభ్ర వాతావరణంలో గొర్రెల వ్యర్థాలు, చెత్త చేదారంతో నిండి ఉన్నదని వెంటనే సంబంధిత అధికారులు బోరుచుట్టు ఉన్న వ్యర్థాలను తొలగించాలని స్థానికులు కోరుతున్నారు. రెండు వారాల నుంచి మౌలాలి పేటకు నీటిని అందిస్తున్న బోరుమోటర్ చెడిపోవడంతో స్థానికులు తీవ్ర నీటి సమస్యను ఎదుర్కొంటున్నారు. గ్రామస్తులు ఫిర్యాదు మేరకు పంచాయతీ సిబ్బంది బోరు మోటర్ బాగు చేసే ప్రయత్నం చేస్తున్నారు. కానీ గత రెండు వారాల నుంచి స్థానికంగా ఉన్న మంచి నీటి బోరు పంపు ద్వారా తాగడానికి, నిత్య కృత్యాలకు ఈ చేతి బోరు పంపు వాడవలసి వచ్చిందని . కానీ ఇది అపరిశుభ్రమైన వాతావరణంలో ఉండడం ప్రజలు ఈ నీటిని త్రాగండానికి వాడటం వలన తీవ్రమైన అనారోగ్య సమస్యలకు గురవుతున్నామని స్థానికులు వాపోతున్నారు. పంచాయతీ ఉన్నతాధికారులు స్పందించి బోరు చుట్టూ ఉన్న అపరిశుభ్రమైన వాతావరణాన్ని వెంటనే తొలగించి ప్రజలకు మంచినీటి సదుపాయం శుభ్రమైన వాతావరణం ద్వారా బోరునీటి వసతి కల్పించ వలసినదిగా గ్రామస్తులు కోరుతున్నారు.



# గంగమ్మ జాతర వైభవంగా జరుపుకుందాం తరలిరండి

### గంగమ్మ విగ్రహాలను ఆవిష్కరించి ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే భూమన



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** అత్యంత ప్రాచీనమైనదిగా ప్రాచుర్యం పొందిన భక్తకోటి పూజలందుకుంటున్న శ్రీతాతయ్యగుంట గంగమ్మ జాతర వేడుకలలో అందరూ భాగస్వాములై అత్యంత వేడుకగా జరుపుకుందాం తరలి రండి అంటూ టీటీడీ చైర్మన్, ఎమ్మెల్యే భూమన కరుణాకరరెడ్డి తిరుపతి ప్రజలకు పిలుపు నిచ్చారు. తాతయ్యగుంట గంగమ్మ తల్లి జాతర ఉత్సవాల్లో భాగంగా బుధవారం స్థానికంగా 15 మండపాల్లో గంగమ్మ తల్లి విగ్రహాలను ఎమ్మెల్యే భూమన ప్రతిష్ఠించి పూజలు నిర్వహించారు. ఇందులో భాగంగా తొలిత (లక్ష్మీపురం సర్కిల్లోని మండపంలో ఏర్పాటు చేసిన గంగమ్మ తల్లి విగ్రహాన్ని ఎమ్మెల్యే భూమన అవిష్కరించి పూజలు నిర్వహించారు. అనంతరం లక్ష్మీపురంలో ఏర్పాటు చేసిన అమ్మవారి విగ్రహాన్ని ఆవిష్కరించి పూజలు నిర్వహించారు. ఎమ్మెల్యే భూమన మీడియాతో మాట్లాడుతూ తిరుపతిలో గంగమ్మ తల్లి జాతర మహోత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయన్నారు. ఆ తల్లికరుణ కటాక్షాలు ప్రజలకు మెండుగా ఉంటూ సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. అత్యంత ప్రాచీనమైనదిగా ప్రాచుర్యం పొందిన ఆలయం శ్రీతాతయ్యగుంట గంగమ్మ ఆలయమని తెలిపారు. అమ్మవారి ఆలయానికి ప్రాముఖ్యత అంతా ఇంతా కాదని, సాక్షాత్తు తిరుమల నండి. అనంతాళ్వార్థ అమృత హసాతో పునర్నిర్మితమైన ఆలయం శ్రీతాతయ్యగుంట గంగమ్మ ఆలయమన్నారు. తిరుపతి గంగమ్మ జాతర ప్రాశస్త్యం చాలా గొప్పదని. భారతదేశంలో జాతర ఉత్సవాలు నిర్వహించే సంస్కృతి తిరుపతి నుంచే ప్రారంభమైందన్నారు. సాక్షాత్తు కలియుగ వైకుంఠుడైన శ్రీవేంకటేశ్వరస్వామి వారి స్వయాన చెల్లెలుగా జాతర సందర్భంగా శ్రీవారి సాలెను అందుకుంటూ అశేష భక్త జనం పూజలతో విరాజిల్లుతున్న శక్తి స్వరూపిణి శ్రీతాతయ్యగుంట గంగమ్మ తెలిపారు. అంతటి చారిత్రాత్మకత, మహిమాన్యత కలిగిన గంగమ్మ జాతరను ఉమ్మడిగా జరుపుకుని ఆ తల్లి కృపాకటాక్షాలకు పాత్రులు కావాల్సిన అవశ్యకత ఉందన్నారు. రాజకీయ విభేదాలు పక్కన పెట్టి మనమందరం గంగమ్మ జాతరను గొప్పగా నిర్వహించుకుందామని.. అంతరూ తరలి అమ్మవారి జాత మహోత్సవాల్లో భాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో మేయర్ డాక్టర్ శిరీష, కార్పొరేటర్లు, ఎస్.బాబు, కోటూరి ఆంజనేయులు, నాయకులు హరినాథ్, కిరణ్ రాయల్, రాము రాయల్, జానీ, లక్ష్మీపతి, రాజారెడ్డి, వెంకటేశులు, రవిచంద్రారెడ్డి, ఆవుల మునిరెడ్డి, సుబ్రమణ్యం, కన్నయ్య, అశోక్, కళావాణి, ప్రమీల, రాజేష్, స్థానికులు పాల్గొన్నారు.

# పేరుకే 24 గంటల ఆసుపత్రి... రెండుగంటలకే పత్తాలేని డాక్టర్

### చౌడేపల్లి ప్రాథమిక ఆరోగ్యకేంద్రంకి జబ్బు చేసింది

**చౌడేపల్లి, మేజర్‌న్యూస్:** పేరుకే 24 గంటల ఆసుపత్రి .సమయానికి అందుబాటులో లేని వైద్యులు. ఏదైనా అత్యవసరమైతే పుంగనూరుకో, లేదా మదనపల్లికో వెళ్ళాల్సిన దుస్తితి. ఎవరైనా పత్రికా విలేకర్లు ఆసుపత్రి వద్దకు వెళ్తే వాళ్ళకేమి పని అంటూ మాట్లాడుచున్న వైద్యురాలు. వైద్యుడు మారినా మారని బోర్డు, దీనిపై వార్తాకథనాలు పత్రికల్లో వచ్చినా పట్టించుకోని వైద్యాధికారిణి. కనీసం సమాచార హక్కు చట్టానికి నోచుకోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం. ఈ కేంద్రం పేరుకే 24 గంటల ఆసుపతి మధ్యాహ్నం రెండుగంటలకే వైద్యులు అందుబాటులో లేరు. ఎవరైనా ఏదైనా అత్యవసర చికిత్స కోసం వస్తే స్టాఫ్ నర్సులే గతి.చోద్యం చూస్తున్న ఉన్నతాధికారులు. గతంలో ఇక్కడ పనిచేస్తున్న మెడికల్ ఆఫీసర్ బదిలీపై ఫిబ్రవరి 2024లో నగిరికి బదిలీ అయ్యారు. అప్పుడు అక్కడే పనిచేస్తున్న డాక్టర్‌కు పూర్తి బాధ్యతలు అప్పగించారు. ఐతేనేమి సదరు డాక్టర్‌కు బాధ్యతలు అప్పగించడం వలన పరిపాలన అస్తవ్యస్తం. ఆసుపత్రి పరిశుభ్రత గాలికొదిలేశారు. ఆసుపత్రి ఆవరణలో ప్రవేటు వాహనాలు అడ్డాగా మారింది. ఆసుపత్రి కాస్త కుక్కల ఆసుపత్రిగా ఉంది. ఎక్కడా చూసినా ఆసుపత్రిలో కుక్కలు దర్శనమిస్తాయి. వాటిని పట్టించుకునే నాధుడే లేదు.ఎవరైనా ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులు ఎవరైనా వెళ్తే మీకేం ఇక్కడ పనంటూ మాట్లాడుతున్నారు.ఇక డ్యూటీ విషయం దేవుడెరుగు మధ్యాహ్నం రెండు గంటలకే వైద్యులు ఉండటం లేదు. కావున వెంటనే ఉన్నతాధికారులు దృష్టిసారించాలని ప్రజలు కోరుచున్నారు.




# తెలుగుదేశం నేత రెడ్డి వారి గురువారెడ్డికి ఘన సన్మానం

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ నేత రెడ్డి వారి గురవారెడ్డి ఇటీవల రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధిగా నియమించడంపై వన్నె కుల క్షత్రియ నాయకులు హర్షం వ్యక్తం చేస్తూ బుధవారం రెడ్డివారి గురువారెడ్డి పలువురు శ్రీకాళహస్తి నియోజకవర్గం వన్నె కుల క్షత్రియ నాయకులు ఘనంగా శాలువాలతో సత్కరించారు. వనిరెడ్లకి అవకాశం కల్పించడం సంతోషం వ్యక్తం చేస్తూ నిరంతరం పార్టీ కోసం పనిచేసే పార్టీ అభివృద్ధి కోసం కృషి చేసే ప్రతిపక్ష పార్టీ విరోచత పోరాటం చేస్తున్న. బీసీ వర్గాల వారికోసం కష్టపడుతున్న రెడ్డివారి గురువారెడ్డికి రాష్ట్ర పార్టీ అధికార ప్రతినిధి పదవి రావడం శుభ పరిణామం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వన్నెరెడ్డి సాధికార కమిటీ సభ్యులు మాజీ మున్సిపల్ వైస్‌చైర్మన్ మిన్నల్ రవి పార్టీ సీనియర్ నాయకులు పేట బాలాజీ. పార్లమెంట్ బీసీ కార్యవర్గ కార్యదర్శి ఎమ్మెస్ రెడ్డి, నియోజకవర్గ అధ్యక్షులు దొరరాజు రెడ్డి, పట్టణ పార్టీ నాయకులు నాగరాజా, మాజీ సర్పంచ్ మునిరెడ్డి, పార్టీ వన్నె రెడ్డి నాయకులు మణికంఠ రెడ్డి, శివారెడ్డి, గోపాల్ రెడ్డి, బాబురెడ్డి, హరిరెడ్డి, మునిరాజారెడ్డి, మండల పార్టీ యువత అధ్యక్షుడు గుణ. వన్నె రెడ్డి సోదరులు పాల్గొన్నారు.

